కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 1 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 303 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## రేపు ఢిల్లీలో ఎన్నికల ప్రచారం
# చేయనున్న బాబు



**అమరావతి జనవరి 31(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరపున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి ..మిగతా 2లో

## బడ్జెట్ సమావేశాలకు...
# ప్రతిపక్షాలు సహకరించాలి
### మీడియాతో ప్రధాని మోడీ ఆకాంక్ష



2

# కాంగ్రెసోళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు

- రేవంత్ నా దెబ్బకు తట్టుకోలేవు
- నేను చెప్పినా వినకుండా
- కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- అప్పుడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం
- జహీరాబాద్ బీఆర్ఎస్ నేతల భేటీలో కేసీఆర్

**సంగారెడ్డి జనవరి 31(నిఘా న్యూస్)** తాను కొడితే మామూలుగా ఉండదని గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని, ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని, అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం, దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని, పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం ..మిగతా 2లో



## ట్రిపుల్ స్పీడ్‌తో...
# డబుల్ ఇంజన్ అభివృద్ధి

- ప్రపంచంలో మూడవ ఆర్థికశక్తిగా భారత్
- మూడు కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం
- కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
- పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం



**న్యూఢిల్లీ జనవరి 31(నిఘా న్యూస్)** సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం 'వికసిత్ భారత్' నిర్మాణమే అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో

## సోనియా వ్యాఖ్యలపై...
# రాష్ట్రపతి భవన్ స్పందన

- రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు
- సోనియాది పూర్ టేస్ట్ అంటూ కామెంట్స్

2

## కేసీఆర్ మీరో.. నేనో తేల్చుకుందాం...
# అసెంబ్లీకి రండి
### కట్టె పట్టుకున్నా సరిగ్గా నిలబడనోడు గంభీరంగా గమనిస్తున్నాడట

- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
- పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్లి డిపాజిట్లు కోల్పోయారు
- కేసీఆర్‌కు ఇప్పుడు మెదడు కూడా చెడి పోయినట్లుంది
- ఏడు లక్షల కోట్లు అప్పుచేసి దనిక రాష్ట్రమని అబద్ధాలు
- టిక్‌టాక్ లైకులతో సంబరపడి పోతున్న కేసీఆర్
- మొగిలిగిద్ద సభలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి జనవరి 31(నిఘా న్యూస్):** ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయిరూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్దలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు గంభీరంగా గమనిస్తున్నారట. ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన ..మిగతా 2లో



హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది

ఏడు లక్షల కోట్లు అప్పుచేసి 18 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనుడు కేసీఆర్



## నూతన ఉస్మానియా ఆసుపత్రికి...
# రేవంత్ భూమి పూజ
### 26.3 ఎకరాల్లో రూ. 2400 కోట్లతో 14 అంతస్తుల నిర్మాణం

**హైదరాబాద్ జనవరి 31(నిఘా న్యూస్):** నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా శుక్రవారం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 2 వేల పడకల ..మిగతా 2లో


## అప్పుల కోసం బ్యాంకులను
# బెదిరిస్తున్న ప్రభుత్వం



- తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీని ప్రకటించాలని గవర్నర్ కు విజ్ఞప్తి
- నెలవారీ పాలనకు అప్పుల క్యాలెండర్
- దేశంలోనే ఏ రాష్ట్రం కూడా ఇంతటి స్థితికి దిగజారలేదు
- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

2

## మెడికల్ సీట్లలో
## స్థానిక కోటాపై పోరుకు
# సర్కారు నిర్ణయం



**హైదరాబాద్ జనవరి 31(నిఘా న్యూస్):** విద్య విద్య పోస్ట్ గ్రాడ్యుయేట్(పీజీ) సీట్లలో స్థానిక కోటా రద్దుపై పోరాటం చేయాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించుకుంది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేలా ఉన్న సుప్రీంకోర్టు తీర్పుపై రాజ్యాంగ ధర్మాసనం వద్దకు వెళ్లడంపై న్యాయనిపుణుల సలహాలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు స్థానిక విద్యార్థులకు తీవ్ర నష్టం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. దక్షిణాదిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రానికి పీజీ మెడికల్ సీట్ల కోటా రద్దుపై లెటర్ రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటల రాష్ట్రాల ముఖ్యమంత్రులతోనూ ఈ అంశం ప్రస్తావించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఎంబీబీఎస్ లో స్థానిక కోటా కింద రాష్ట్రంలో అర్హత పొందిన వారే, పీజీలో స్థానిక కోటా రిజర్వేషన్లకు అర్హులు అవుతారని రాష్ట్ర సర్కారు జీవో148, 149లను తీసుకువచ్చింది. ఇతర రాష్ట్రాల వారు రాష్ట్రంలో ఎంబీబీఎస్ చదివినంత మాత్రాన పీజీ స్థానిక కోటా వర్తించదని ఆ జీవోలో పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు స్థానిక కోటా కింద పీజీ ప్రవేశాల్లో ఎక్కువగా అవకాశాలు లభిస్తాయి. తాజాగా స్థానిక కోటాను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో సీట్లన్నీ ఆలిండియా ..మిగతా 2లో

# పదవీకాలం పూర్తయ్యే వరకు టైం దొరకదా!
### ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ జనవరి 31(నిఘా న్యూస్):** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి, కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి, మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత, రీజనబుల్ టైమ్ అంటే, మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా..? అంటూ తెలంగాణ స్పీకర్‌ను ..మిగతా 2లో

## ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక...
# డీఎస్సీ నోటిఫికేషన్



- టీచర్ల బదిలీలపై చట్టాన్ని తీసుకొస్తాం
- జగన్ మూడు వేల కోట్ల ఫీజు బకాయిలు పెట్టారు
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి

2



## మెడికల్ సీట్లలో స్థానిక కోటాపై పోరుకు సర్కారు నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

కోటాలోకి వెళ్లనున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో ఉన్న స్థానిక విద్యార్థులకు సీట్లు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్/బీఏఎంఎస్ చేసిన వారికి పీజీలో స్థానిక కోటా పరిధిలోనే ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని తెలంగాణ సర్కారు పేర్కొంది. తెలంగాణ స్థానికుల్కె ఉండి రాష్ట్రంలోనే ఎంబీబీఎస్, ఇన్ సర్వీస్ అభ్యర్థులకు రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం పీజీ ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని అధికారులల చెబుతున్నారు. రాష్ట్రంలో విద్యకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లోనే ఉన్నాయని పేర్కొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు 13 వేల మందికి ఒక పీజీ స్టూడెంట్ సేవలు అందిస్తుండగా, ఉత్తరాదిలో అంతకు మూడిరతల మందికి ఒక పీజీ స్టూడెంట్ సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలో కాలేజీల సంఖ్య పెరిగి పోయింది. 2014 వరకు ఐదుగా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్య ఇప్పుడు పెరిగి 34కు చేరింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. 2025 నాటికి రాష్ట్రంలో 2,924 పీజీ సీట్లు అందుబాటులో ఉంటే అందులో 50 శాతం స్థానిక కోటా రిజర్వేషన్ ప్రకారం 1,462 పీజీ సీట్లు రాష్ట్రంలోని విద్యార్థులకు మాత్రమే రాగ, తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో 1462 సీట్లు కూడా ఆలిండియా కోటాలోకి వెళ్లిపోనున్నాయి. ఈ నిర్ణయంతో ఆయా రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు దెబ్బతింటాయని అధికారులు పేర్కొన్నారు.

## అప్పుల కోసం బ్యాంకులను బెదిరిస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్ జనవరి 31 (నిఘా న్యూస్)** తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో విఫలమై, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలు, దుబారా ఖర్చులు, రాజకీయ నియామకాలు, కోట్లాది రూపాయల ప్రజాసొమ్ముతో అడ్వర్టైజ్ మెంట్ల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని, ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్తామని ఎన్వీఎస్ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా గుల్లకావడంతో ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రాష్ట్రం చేరుకోవడమంటే ప్రమాదఘంటికలను తెలియజేస్తోంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకమైన దిగజారిన ఆర్థిక దుస్థితి లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నామని ప్రభాకర్ వెల్లడించారు. అయితే, వన్ ట్రిలియన్ వ్యవస్థ దిశగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నెలవారీ అప్పుల ప్రణాళికతో ముందుకెళ్తుందని ఎద్దేవా చేశారు. కొత్త అప్పుల కోసం బ్యాంకులను బెదిరించడం రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. వివాదాల్లో ఉన్న భూములు, న్యాయ చిక్కుల్లో ఉన్న భూములను కార్పొరేషన్లకు కేటాయించి, వాటిని తనఖా పెట్టి రుణం పొందాలని చూస్తున్నారు. కొత్త అప్పుల కోసం బ్యాంకుల ఉన్నతాధికారులను బెదిరింపులకు గురిచేయడం దుర్మార్గం. కార్పొరేషన్లకు కేటాయించిన భూములతో బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి రుణం పొందాలను కోవడం అనైతికమని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. నెలనెలా పాలన గడవాలంటే ఎంత అప్పు చేయా లనే దానికోసం ప్రత్యేకంగా క్యాలెండర్ సిద్ధం చేసుకోవడం విచారకరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కొత్త పెట్టుబడుల విషయంలో వివిధ విదేశీ కంపెనీలు, సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో ఎక్కడా కొత్త కంపెనీలు ప్రారంభించిన దాఖలాల్లేవు. కొత్త పరిశ్రమలు ఏర్పడక పోవడం ఆర్థిక విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్లి, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం, పరిస్థితులపై ఫిర్యాదు చేస్తామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

## నూతన ఉస్మానియా ఆసుపత్రికి... రేవంత్ భూమి పూజ

**మొదటి పేజీ తరువాయి...**

సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. రూ.2,400 కోట్లతో 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం జరుగనుంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నలువైపులా రోడ్లు వేయనున్నారు. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇందులో ఉండేలా ఏర్పాటు చేస్తారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఉండనున్నాయి. ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులను నిర్మిస్తారు. ప్రస్తుతం అఫ్జల్‌గంజ్‌లో ఉన్న ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో కొత్త ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించాలని నిర్ణయించారు. భూమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కే కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## పదవీకాలం పూర్తయ్యే వరకు టైం దొరకదా!

**మొదటి పేజీ తరువాయి...**

సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహా పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.


# కాంగ్రెసోళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు

**మొదటి పేజీ తరువాయి...**

దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని, రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్, ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు.

'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగినట్లైంది. తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో, లేదో ఇచ్చినా కూడా మోసమే,ఎన్నికల కోసమే ఇస్తారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. భారాస హయాంలో ఆదాయం ఏటా పెరిగితే ఇప్పుడు పడిపోయింది. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయి. మరో నాలుగు నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. భూముల ధరలు బాగా పడిపోయాయి, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకెళ్తున్నారు. మళ్లీ పాత కాంగ్రెస్ మోపైంది. విద్యుత్ కోతలు ఉన్నాయి, తాగునీరు సరిగా రావడం లేదు. సాగునీటి ప్రాజెక్టులను పండపెట్టారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల కోసం పోరాడదాం. ఇప్పుడే కరెంటు కోతలు ఉంటే, ఏప్రిల్, మే లో ఎలా ఉంటుందో రాజ్యం అంటే ఇలానే ఉంటుందా ఏడాది పూర్తయింది. ఎండగట్టాలని మన వాళ్లు అంటున్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ బహిరంగసభ పెట్టి ప్రభుత్వాన్ని ఎండగడదాం. నేను గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నాను. కొడితే మామూలుగా కాదు గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు. నేను ఎన్నో ప్రభుత్వాలను చూశాను కానీ, ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఏడాదిలోనే ఇంత వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చింది. కాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే జనాలు కొట్టేలా ఉన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే, భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్,ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి. కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వుకోమందాం. ఖచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదని కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హరీస్ రావు, ఎమ్మెల్యేలు సునీతా రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మీరో నేనో తేల్చుకుందాం...అసెంబ్లీకి రండి



**మొదటి పేజీ తరువాయి...**

రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు అసెంబ్లీకి రండి లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. మీలాగా మాట తప్పే వ్యక్తిని కాదు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని అనేక హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్తే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. ఇక్కడి ప్రాజెక్టులను పండబెట్టారని విమర్శలు గుప్పించారు. భారాస పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చాం. సోషల్ మీడియాలో నాకంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయంటు న్నారు. కేంద్రమంత్రి, సీఎంగా చేసిన కేసీఆర్ సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటే. మీరో నేనో తేల్చుకుందాం. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారు. ఎవరూ బాధపడటం లేదు. రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు, రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం' అని సీఎం వివరించారు. తెలంగాణను ధనిక రాష్ట్రంగా మార్చినట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. తెలంగాణను అప్పుల గండం నుంచి గట్టెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమే. ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.. రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు.. ఆయన గంభీరంగా చూస్తున్నడట.. ఎవరిని చూస్తున్నావ్? అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు. జహంగీర్ పీర్ దర్గాకు, వేములవాడ రాజన్నకు నిధులు ఇస్తానని మోసం చేసినవ్.. పాలమూరును ఎరవేసి ఎండబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. మాప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరిగింది, రైతు భరోసానూ ఇస్తున్నం.. మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం.. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం.. మొదటి ఏడాదిలోనే 55142 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. నీ నాయకత్వంపై నీకు నమ్మకం ఉంటే అసెంబ్లీకి రా.. కొడితే బలంగా కొట్టడం సంగతి పక్కకు పెడితే సరిగ్గా నిలబడటం నేర్చుకో.. ట్విట్టర్ లో ఈయనకు లైకులు ఎక్కువ వచ్చాయని చెప్పుకుంటుండు.. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన సోషల్ మీడియాలో లైకులు వచ్చాయని చెప్పుకుంటుండు అంటే ఆయన మానసిక స్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి. కేసీఆర్ ముందు నీ కొడుకును, అల్లుడిని దారిలో పెట్టుకో. బీసీ కులగణన, మాదిగ వర్గీకరణపై ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ పెడుతున్నాం. పొంకనాలు కొట్టుడు కాదు.దమ్ముంటే అసెంబ్లీకి రా మాట్లాడుకుందాం ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ కు ప్రజలతో బంధం తెగిపోయింది.. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి నోటు కేసీఆర్ మమ్మల్ని అభినందించడానికి నీకు మనసు రాకపోతే ఫామ్ హౌస్ లోనే పడుకో' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# రేపు ఢిల్లీలో ఎన్నికల ప్రచారం చేయనున్న బాబు

**మొదటి పేజీ తరువాయి...**

చంద్రబాబు శనివారం వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి నేడు ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం కానున్నారు. ఆదివారం ఎంపీలతో కలిసి బీజేపీ తరఫున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్, బీజేపీ, ఆప్ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రతి పార్టీ తమ అగ్రనాయకులను రంగంలోకి దింపుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికలకు మరి కొన్ని రోజులు మాత్రమే ఉండడంతో జోరుగా ప్రచారం సాగుతోంది. పోటాపోటీలు ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలు ప్రకటిస్తూ ఓటర్లను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో ముఖ్య నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిభ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

# ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డీఎస్సీ నోటిఫికేషన్

**అమరావతి జనవరి 31(నిఘా న్యూస్)** రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మార్చిలో పక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని, అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడిరచారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేల కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. 'మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండిరగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు. ఇదిలావుంటే పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పోలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. 'మా పార్టీకి కార్యకర్తలే బలం, కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.



## బడ్జెట్ సమావేశాలకు... ప్రతిపక్షాలు సహకరించాలి

**న్యూఢిల్లీ జనవరి 31(నిఘా న్యూస్)** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలుపల ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలపైనేఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోడీ తెలిప్పారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 16 బిల్లులను ప్రవేశపెట్టాలని చూస్తోంది. వీటిల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుతోపాటు పలు బిల్లులను ప్రభుత్వం పెట్టనుంది. బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు, ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలకు చురకలు అంటించారు. 'పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలి. భారత శక్తిసామర్థ్యాలు మనకు విశేష గుర్తింపును ఇస్తాయి. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. మూడోసారి పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నాం. ఈ వార్షిక పద్దు ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుంది. భారత్ అభివృద్ధి లక్ష్యంతో మిషన్ మోడ్‌లో ముందుకెళ్తున్నాం. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. పార్లమెంటులో చరిత్రాత్మక బిల్లులు ప్రవేశపెడుతున్నాం. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నాను' అని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు.



## సోనియా వ్యాఖ్యలపై రాష్ట్రపతి భవన్ స్పందన

**న్యూఢిల్లీ జనవరి 31 (నిఘా న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోనియా గాంధీ వ్యాఖ్యలపై ఇప్పటికే బీజేపీ నేతలు విరుచుకు పడుతుండగా, తాజాగా సోనియా గాంధీ కామెంట్స్‌పై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. సోనియా వ్యాఖ్యలకు ధీటుగా అదే రేంజ్‌లో సెట్కెరికల్‌గా రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్లో చేసిన ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆమె వ్యాఖ్యలు పూర్తిగా ఖండిరచదగినవి. రాష్ట్రపతి ప్రసంగం పై సోనియా గాంధీది పూర్ టేస్ట్ అంటే పేలవమైన అభిరుచి అంటూ రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. సోనియా కామెంట్స్‌కు ఏకంగా రాష్ట్రపతి ఆఫీస్ రియాక్ట్ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ స్పందించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ 'ప్రసంగం చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేక పోయింది. అంతగా చదవాల్సింది కాదు. పూర్ థింగ్' అంటూ ప్రెసిడెంట్ స్పీచ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోనియా వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాం గ బద్ధమైన అత్యున్నత స్థానంలో ఉన్నప్పటికీ గిరిజనులను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటు అయిపోందని బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. ఆదివాసీ, గిరిజనులు అంటే కాంగ్రెస్ కు చిన్నచూపని సోనియా గాంధీ వ్యాఖ్యలతో ఆ విషయం మరోసారి స్పష్టమైందన్నారు.



ఉద్యోగ విరమణ పొందుతున్న చిలకపల్లి రమేష్ దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మడత వెంకట్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బోడపూడి రాజా ఇల్లందు పట్టణ సింగరేణి రిటైర్డ్ ఉపాధ్యాయులు ఇల్లందు ప్రధాన విలేకరి కొత్త వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

*–ఇల్లందు, జనవరి 31 (నిఘా న్యూస్):*

## ఆసుపత్రి, కోర్టు భవన నిర్మాణాల పరిశీలించిన కేఎల్ఆర్



**మహేశ్వరం, జనవరి 31 (నిఘా న్యూస్):** మహేశ్వరం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి, నూతన కోర్టు భవన నిర్మాణ పనులను కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. దావఖానాకు పెద్ద గేట్లును కె ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఇస్తున్న గేట్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణ పనులను కేఎల్ఆర్ పరిశీలించారు. సదరు కాంట్రాక్టర్లు పనులను ఉన్నత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలన్నారు.

## ఉప్పల్ లో బిఆర్ఎస్ ను బలోపేతం చేయండి



**ఉప్పల్, జనవరి 31 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నందినగర్ లోని బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ నాయకులు పిల్లి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కావడానికి కృషి చేయాలని కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. డివిజన్లోని ప్రతి కార్యకర్తలతో కలిసి సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి ప్రజలకు చేరువ కావాలని పేర్కొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు



**ఉప్పల్, జనవరి 31 (నిఘా న్యూస్):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల శుక్రవారం మాంటఫోర్ట్ బ్రదర్స్ పుట్టినరోజు వేడుకలు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ హాజరయ్యారు. వేడుకలను పురస్కరించుకొని ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల ప్రతిభను గుర్తించి తరగతుల వారీగా జనరల్ ప్రొఫెషెన్సీ బహుమతులు, అకడమిక్ ఎక్సలెన్స్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంవత్సరానికి మొత్తంగా పూర్తి హాజరు ఉన్న విద్యార్థులకు టీచర్లకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. వివిధ సాంస్కృతిక ఎంతగానో అలరించాయి.

## కేంద్ర బడ్జెట్ లో జిల్లాకు నిధులు కేటాయించాలి

### సిపిఎం నాయకుల డిమాండ్



**మద్దూర్, జనవరి 31 (నిఘా న్యూస్):** కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టుతున్న సందర్భంగా నారాయణ పేట జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరుతూ మద్దూరు మండల పరిధిలోని పేదిరిపాడ్ లో సిపిఎం నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ కేంద్ర పాలక పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఈ ప్రాంత చిరకాల హామీ ఈ ప్రాంత ప్రజల కోరిక అయినా వికారాబాద్ – కృష్ణ రైల్వే లైన్ ఎన్నికల సందర్భంగా మాత్రమే హామీ ఇస్తూ విస్మరిస్తున్నారని అన్నారు. ఈ సారైనా బడ్జెట్ లో నిధులు కేటాయించి బీజేపీ నాయకులు వారి చిత్త శుద్ధి ని నిరూపించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నారాయణపేట జిల్లా కు కేంద్రీయ విద్యాలయం, నవోదయ, సైనిక్ పాఠశాలను మంజూరు చేయాలని, వెనుకబడ్డ ఈ జిల్లాకు బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించిటట్లు ఈ జిల్లా బీజేపీ ఎంపీ డీకే అరుణమ్మ, బీజేపీ నాయకులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్, వెంకటప్ప,కనకప్ప , ఎల్లప్ప,అంజి తదితరులు ఉన్నారు.

# జగ్గంపేటలో.. వైభవంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

### పట్టు వస్త్రాల సమర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీ మణి

**జగ్గంపేట, జనవరి 31 (నిఘ న్యూస్):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్దగల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ పూజలను మావిళ్ళపల్లి రామకృష్ణ వేద పండితులు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్, జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో–ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జ్యోతుల మణి అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజలను పొట్టి రాజేష్ శ్రీవల్లి దంపతులు పీటలపై కూర్చుని భక్తిశ్రద్ధలతో వాసవీ మాతకుఉదయం పంచామృతాభిషేకం పతాకావిష్కరణతో ప్రారంభించి గణపతి పూజ, నవగ్రహ శాంతి హెూమం, పూర్ణాహుతి, కుంకుమ పూజ, లలిత సహస్రనామం, మహిళలు 108 ఒత్తులతో దీపారాధన నిర్వహించి వాసవి మాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, జీను మణిబాబు, వాసవి క్లబ్ డిస్టిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, కొత్త బైరవ



కృష్ణ, కొత్త రాము, బోండా నూకబాబు, మానేపల్లి వీర్రాజు గుప్తా, పాబోలు స్వామి, మాతం శెట్టి సాయిబాబా, బొండాడ జగన్, బోండా అయ్యప్ప, ముమ్మిడివరపు లలిత్ బాబు, మానేపల్లి రామానుజ, ఎస్ వెంకన్న బాబు, కాకి ఆనందం, బోండా రాంపండు, బోండా కాశి, ఏఎస్ఐ సన్యాసిరావు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు బోండా విజయ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గద్దర్ జయంతి

**చిలుకానగర్, జనవరి 31 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ ఆధ్వర్యంలో దివంగత ఉద్యమ కెరటం, మహా విప్లవ కవి, యుద్ధనౌక గద్దర్ 77 వ జయంతిని చిలుకా నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా.మహేందర్ మాట్లాడుతూ గద్దర్ జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంకితం చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ తన ఆట ద్వారా పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి ముఖ్యంగా పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా అనే పాట ద్వారా ఉద్యమానికి మరింత బలాన్ని చేకూర్చి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో డాక్టర్ జయశంకర్ తో కలిసి తెలంగాణ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. గద్దర్ ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ, ఏ అవార్డు కూడా తీసుకోలేదని, అందుకనే ప్రజలు ప్రజా యుద్ధ నౌకా అనే అవార్డు ద్వారా పిలుస్తారని ఆ గౌరవం ఒక్క గద్దర్ కు మాత్రమే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొంద్ర రాములు, పడిగం రాంనర్సయ్య, దేవుళ్ళ పురుషోత్తం, కొంగరి రామచందర్, వజ్జల



ఆంజనేయులు, కొంద్ర కనకరాజు, మామిడి పోచయ్య, సిటోల జయ కిషన్, కొండ నరేష్, అల్లూరి థామస్, మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రారంభం

**రామంతాపూర్, జనవరి 31 (నిఘా న్యూస్):** సెయింట్ జాన్స్ పాఠశాలలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనను ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ లో వివిధ స్టాల్ లను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 500ప్రాజెక్టులు ఉంటే ఈసారి 650 ప్రాజెక్టులు ఉన్నాయని,ఇందుకు అధ్యాపక బృందం విద్యార్థులకు సహకరించాలని సూచించారు. 650 ప్రాజెక్టులు చేసిన విద్యార్థులకు హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు. సైన్స్ ఫెయిర్ ల ద్వారా విద్యార్థుల్లో చైతన్యాన్ని ,ప్రతిభను, విజ్ఞానాన్ని మరింత పెంచుతాయన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలు మరింత మెరుగుపర్చుకోవాలని విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ సాంకేతిక అంశాలు తెలిసే విధంగా ఉపాధ్యాయులు నేర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులు తెలంగాణ భవిష్యత్ ఆస్తి గా తయారు చేసే బాధ్యత అధ్యాపక వర్గానిదని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. రామంతపూర్ బిజెపి కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థులలో క్రియేటివిటీని పెంపొందించినప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ సూరం మమత,రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఫీక్, ఉప్పల్



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,మార్తా ఉపేందర్ రెడ్డి, బుక్కాసురేష్, సత్తన్న, జిల్లు, రాఘవేందర్, సందీప్, భాస్కర్, సతీష్ గౌడ్, అశోక్, జంగయ్య, శ్రీధర్,సాయి యాదవ్, కాశమల్ల శంకర్, చింటూ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# కండక్టర్ గా చేరి సూపరింటెండెంట్ గా ఎదిగిన అశోక్

### ఘనంగా పదవీ విరమణ సన్మానం

**హైదరాబాద్, జనవరి 31 (నిఘా న్యూస్):** విధినిర్వహణనే కర్తవ్యంగా నిరంతరం పని చేస్తూ తోటి ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసి అందరి మన్ననలను పొందిన ఉత్తమ అధికారి అశోక్ కుమార్ అని ఆర్టీసీ గ్రేటర్ జోన్ డిప్యూటీ సీఈఓ తిరుపతమ్మ తెలిపారు. ఆర్టీసీ డిప్యూటీ సీఈఓ కార్యాలయంలో సూపరిండెంట్ (ఫైనాన్స్)గా విధులు నిర్వర్తిస్తు పదవి విరమణ పొందిన సూపరిండెంట్ (ఫైనాన్స్) అశోక్ కుమార్ దంపతులను గజమాల, పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ సంస్థలో కండక్టర్ గా విధులలో చేరి అంచెలంచెలుగా సూపరిండెంట్ (ఫైనాన్స్)గా ఎదిగారని చెప్పారు. అందరితో కలుగొలుపుగా ఉంటు ఎవరికి సమస్య వచ్చిన పరిష్కరించటంతో పాటు నిర్వర్తించే విధుల పట్ల తీసుకోవలసిన బాధ్యతలను వివరించి చైతన్య పరిచేవారని చెప్పారు. ఆయన సంస్థకు అందించిన సేవలు అభినందనీయమని చెప్పారు. డిప్యూటీ సీఈఓ లు తిరుపతమ్మ, బీనా,




అకౌంట్స్ ఆఫీసర్లు, కే ఎల్ ఎన్ రెడ్డి, జీయా ఉద్దిన్, సూపర్ వైజర్లు నర్సిరెడ్డి, యాదయ్య, సత్తయ్య, స్వరూప రాణి, వెంకటయ్య, అక్బర్ ఉద్యోగులు ఆర్ కృష్ణారావు, శ్రీశైలం, వెంకటయ్య, నిరంజనీ, శ్యామల, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుతోనే మార్పు సాధ్యమని గుర్తించిన గద్దర్



### సమ సమాజ నిర్మాణం కోసం గద్దర్ పాటు పడ్డారు: కేఎల్ఆర్

**మహేశ్వరం, జనవరి 31 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో పేదలు లేని కుటుంబాలుగా మారాలని, సమ సమాజ నిర్మాణం కోసం గద్దర్ పాటు పడ్డారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. దివంగత నేత, గాయకుడు గద్దర్ జయంతి ఉత్సవం సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాంస్కృతిక బృంద కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా ఉద్యమం చేసి రాజ్యాధికారం సాధ్యమని భావించే గద్దరన్న కాంగ్రెస్ లో చేరారని కేఎల్ఆర్ అన్నారు. సమ సమాజం అభివృద్ధి చెంది బీదత్వం లేని కుటుంబాలుగా మారాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఓటు హక్కుతో మార్పు సాధ్యమని ఆఖరి జీవితంలో కాంగ్రెస్ లో చేరారని కేఎల్ఆర్ తెలిపారు. గద్దరన్నకు ఆరోగ్యం బాగోలేక పోతే ఆపరేషన్ కోసం వెంటనే ఆస్పత్రిలో జాయిన్ కావాలని సూచించినట్లు కిచ్చెన్న గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గద్దర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించటం గొప్ప విషయమన్నారు కేఎల్ఆర్. గద్దర్ మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందులో మైసమ్మ విగ్రహ ప్రతిష్ట

### పూజలు నిర్వహించిన మాజీ వైస్ చైర్మన్ మడత



**ఇల్లందు, జనవరి 31 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని జిసిసి గోడౌన్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఆవిష్కరించబడుతున్న శ్రీ మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పదివేల రూపాయలు కానుకగా ఇచ్చిన ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మడత వెంకట్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఏక్త హౌస్ టీం సభ్యులు హమాలి యూనియన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ పై విద్యార్థులకు అవగాహన




**ఉప్పల్, జనవరి 31 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులకు యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమం పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా జె.విశ్వనాథ్ కుమార్ వైఎఫ్ఎస్ఐ సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆవిష్కరణలు ప్రపంచగతిని మారుస్తున్న క్రమంలో ఔత్సాహిక విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి విద్యార్థులు అవార్డులు పొందాలని కోరారు. వైఎఫ్ఎస్ఐ పోర్టల్ లో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో నమోదు చేసుకొని ఆరు మాడ్యుల్స్ ని పూర్తి చేసుకొని సర్టిఫికేట్ పొందాలని కోరారు. ఆ తదుపరి సమాజ అభ్యున్నతి కోసం యువత కొన్ని ఆలోచనలు, ఆవిష్కరణలు పంచుకోవాలని సూచించారు. వంశీకృష్ణ రిసోర్స్ పర్సన్ గా వ్యవహించగా, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, ఇడిసి కన్వీనర్ డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్.రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్ వంశీకృష్ణ విద్యార్థులకు శిక్షణ అందించి, పోర్టల్ లో నమోదు, నిర్వహణ గురించి వివరించారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ప్రముఖులు



**తాండూరు, జనవరి 31 (నిఘా న్యూస్):** సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ లావణ్య అభినందన్ దంపతుల కూతురు డాక్టర్ అఖిల వివాహం లోహిత్ తో తాండూరు పట్టణ కేంద్రంలోని మెథడిస్ట్ చర్చిలో వివాహ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చర్చి ఫాదర్ లు ప్రార్థనలు చేసి, దీవెనలు అందించారు. అనంతరం వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వివాహ వేదికపై తోటి డాక్టర్లు, బంధుమిత్రులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 8న.. గరిగుట్ట పెద్దమ్మ బోనాల జాతర

### అన్ని మతాలను కాంగ్రెస్ గౌరవిస్తుంది

### మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కెఎల్ఆర్




**మహేశ్వరం, జనవరి 31 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు జల్ పల్లి మున్సిపాలిటీలో ప్రతిష్టాత్మక గరిగుట్ట పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8,9,10న జరిగే బోనాల జాతర ఏర్పాట్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కమిషనర్ సహా అధికార యంత్రాంగాన్ని కిచ్చెన్న కోరారు. ప్రతీ మతాన్ని, వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే పార్టీ ఒక్క కాంగ్రెస్సేనని కేఎల్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విటల్ బాబా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు బుడమల యాదగిరి, కెంచె లక్ష్మీనారాయణ, నాయకులు షేక్ జహంగీర్, చింత కింది నవీన్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దర్బార్ కేఫ్ ను ప్రారంభించిన మైనంపల్లి




**తూప్రాన్, జనవరి 31 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో దర్బార్ స్ట్రీట్ కేఫ్ చాయ్ హెూటల్ ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇందులో మెదక్ జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల పోరం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ చిటుకుల మహిపాల్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు జావేద్ పాషా, కాంగ్రెస్ నాయకులు గరిగే నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, జనవరి 31 (నిఘా న్యూస్):** నందినగర్ లోని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి ఉప్పల్ డివిజన్ నాయకులు జెట్ట కిషోర్ కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం కావడానికి కృషి చేయాలని కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఉప్పల్ డివిజన్ లో పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేయాలని కేటీఆర్ జెట్ట కిషోర్ కు సూచించారు.

## తూప్రాన్ లో గద్దర్ జయంతి వేడుకలు



**తూప్రాన్, జనవరి 31 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ లో ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ప్రజల సమస్యలను తన గొంతుక చేసుకొని ఉద్యమ స్ఫూర్తితో పాటలు పాడేవారు, ప్రజల్లో చైతన్యాన్ని నింపేవారు. అంతేకాకుండా తూప్రాన్ పెద్ద చెరువు పరిస్థితిని గమనించిన గద్దర్ ఎత్తిపోతల పథకం ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ను ప్రభుత్వంచే ఏర్పాటు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. తూప్రాన్ వ్యవసాయదారుల గుండెల్లో నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఇందులో అంబేద్కర్ సంఘం యువకులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, జనవరి 31 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్-గండి మైసమ్మ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదులను సానుకూలంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్థానని తెలియజేసారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జడ్జి ఉష శ్రీ



**వలిగొండ, జనవరి 31 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఎం ఉషశ్రీ శాంతి నిలయం బాలికల గృహాన్ని తనిఖీ చేసి వసతులు ఏర్పాట్లు భోజనం డార్మెటరీ బాత్రూంలను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా పిల్లలకు సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి,అడ్వకేట్ రోసి, మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇన్చార్జి బాలగోని సాయి దీప్, పారా లీగల్ వాలంటీర్స్ శ్రీశైలం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




**శ్రీకాళహస్తి, జనవరి 31 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం నందు గుండెలు గుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురుమిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చెంచయ్య పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ చే అన్ని సబ్జెక్టులకు రూపొందించిన స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించారు. విద్యార్థులు కష్టపడి మంచి మార్కులు సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు గురు మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు పదవ తరగతి పిల్లలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మస్తాన్రావు,రమాదేవి, భాస్కరయ్య, శ్రీకర్, మునీశ్వర్ రెడ్డి, జయసింహ విద్యార్థులు పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులు గురుమిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్ విజయ్ కుమారి, హెచ్ఎం. చెంచయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# మద్దూర్ మండల అధికారులతో కలెక్టర్ సమీక్ష



**మద్దూర్, జనవరి 31 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మండలానికి చెందిన అధికారులతో ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో ప్రధానంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలపై గ్రామాల వారీగా అర్హుల జాబితా వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయా జాబితాలపై కూలంకషంగా చర్చించారు. ఆయా పథకాలకు అర్హుల జాబితాను ఏ ప్రాతిపదికన తయారు చేశారని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోనే మద్దూరు మండలం ఉందని అధికారులు గుర్తుపెట్టుకొని పనిచేయాలని, ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన శాఖా పరమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. సమీక్షా సమావేశం ఉంటుందని ముందుగానే సమాచారం ఇచ్చినా కూడా ఎందుకు అన్ని వివరాలతో సమావేశానికి రాలేదని ఇద్దరు ముగ్గురు అధికారులను ఆమె నిలదీశారు. గతనెల జనవరి 26న మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించి ఎంతమందికి మంజూరీ పత్రాలను అందజేశారని అడిగారు. అలాగే మండల మొత్తంగా ఆయా పథకాలకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని?ఎన్ని బృందాలు సర్వే చేశాయని వారిలో ఎంతమందిని అర్హులుగా నిర్ధారించారని అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ భరోసా పథకం కింద మండలంలో మొత్తం డిస్పోజ్ చేయాలన్నారు. అభ్యంతరాలు ఎన్ని వచ్చాయన్నారు. అన్నింటినీ తిరస్కరించవద్దని చెప్పారు. ఎంపీడీవో గైడ్ చేయాలన్నారు. డిఆర్డిఓ సైతం అధికారులతో సమీక్ష జరిపి మార్గ నిర్దేశం చేయాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అమలవుతుందా లేదా అని ఎంఈఓ ను ప్రశ్నించారు. ఖచ్చితంగా మెను ఫాలో కావాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగిన కలెక్టర్ కు మండలంలోని పల్లెర్ల,నందిపాడు పాఠశాలల్లో పాత బియ్యం ఉన్నాయని, ఇటీవలే ఆ బియ్యాన్ని మార్పించి, కొత్త బియ్యాన్ని తెప్పించడం జరిగిందనీ ఎంఈఓ కలెక్టర్ కు వివరించారు. వంట ఏజెన్సీ, నూనె, ఇతర నిత్యావసర సరుకులను అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ నెలలో ఎవరెవరు ఎన్ని పాఠశాలలను విజిట్ చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో క్షేత్రస్థాయిలో పరిశీలించి రిమార్క్స్ తో పాటు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కలెక్టర్ కోరారు. కొన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులు ఇంటి నుంచి కూరగాయలు తెచ్చుకుంటున్నారని అధికారులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మండలంలో తమకు కేటాయించిన పాఠశాలలన్నింటికి వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రెగ్యులర్ గా అదే విధంగా పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీ గా ఏర్పడిన మద్దూరు లో పక్కనే ఉన్న చాపన్ చెరువు తండా, ఎర్రగుట్ట తండా, భీంపూర్ నాగంపల్లి గ్రామాలను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్దూరు రోడ్డు విస్తరణ పనులు ఎంత వరకు వచ్చాయని, పనులను వేగంగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీకి ఎంత మంది అధికారులను నియమించారని కలెక్టర్ ప్రశ్నించగా నారాయణపేట మున్సిపాలిటీకి చెందిన ఇంజినీర్, టీపీఓ, అకౌంటెంట్ ను మద్దూరు మున్సిపాలిటీకి ఇన్ చార్జీలుగా ప్రభుత్వం నియమించినట్లు ఇన్ చార్జీ కమిషనర్ నాగరాజు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ జనాభా వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ నాలుగు గ్రామాలు విలీనం అయితే మద్దూరు మున్సిపాలిటీ జనాభా 20 వేలు దాటుతుందని తెలిపారు. ఈ మున్సిపాలిటీలో అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులంతా సమన్వయంతో అర్హులందరికీ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, తహసిల్దార్లు మహేష్ గౌడ్, జయరాం, ఎంపీడీఓలు నరసింహ రెడ్డి, కృష్ణా రావు, ఎంఈఓ బాల కిష్టప్ప, ఎంపీఓ రామన్న, ఇరిగేషన్ ఏఈ మమత, వ్యవసాయశాఖ ఏ.వో, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం




### మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ

**తూప్రాన్, జనవరి 31 (నిఘా న్యూస్):** క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓడినవారు నిరుత్సాహ పడకుండా కృషి, పట్టుదలతో విజయాలను సాధించడానికి నిరంతరం సాధన చేయాలని తూప్రాన్ మండల విద్యాధికారి డా. పర్వతి సత్యనారాయణ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 14 బాల బాలికల క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పర్వతి సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడాకారులు ఆటలలో రాణించడం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడాకారులు క్రీడలలో మంచి నైపుణ్యాలను సాధించడానికి ప్రణాళికతో కూడిన శిక్షణ తీసుకోవాలని అన్నారు. పాఠశాల క్రీడా సమాఖ్య, మెదక్ జిల్లా ఆధ్వర్యంలో తూప్రాన్ పట్టణంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గంగాలను అభినందించారు. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల క్రీడాకారులకు తూప్రాన్ పట్టణం వేదిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో క్రీడల నిర్వహణకు ముందుకు వచ్చే వారికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని యం.ఇ.ఓ. సత్యనారాయణ తెలిపారు. అనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గంగాల మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి ప్రో డి.రాధా కిషన్ సహకారంతో ఈవిద్యా సంవత్సరంలో జిల్లాలో ఫుట్ బాల్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి పది జిల్లాల నుండి మూడు వందల మంది క్రీడాకారులు, 40 మంది కోచ్, మేనేజర్లు పాల్గొనడం జరిగిందని, క్రీడోత్సావాల నిర్వహణకు గాను జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న వ్యాయమ ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకుని విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరిలో జరిగే సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి క్రీడోత్సవాలలో పాల్గొనే అండర్ 14 బాల బాలికల తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఒలింపియా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేష్, టోర్నమెంట్ కో ఆర్డినేటర్ శ్యామ్ సుందర్ శర్మ, గోవర్ధన్, రాష్ట్ర పరిశీలకులు గంగ మోహన్, రవికుమార్, ఫిజికల్ డైరెక్టర్లు చంద్రమోహన్,పద్మ, మాలతి, లతిఫా ఉన్నిసా, మంజుల, సరోజినీ, శంకర్, మధు, కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. హోరా హోరీగా సాగిన మెదక్, నిజామాబాద్ జట్ల మధ్య పోరు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో బాలుర ఫైనల్ మ్యాచ్ మెదక్, నిజామాబాద్ జట్ల మధ్య హోరా హోరీగా జరిగింది. ఇరు జట్ల మధ్య మూడు పర్యాయాలు జరిగిన మ్యాచ్ లలో రెండు జట్లూ సమాన స్కోర్ సాధించి బరిలో నిలవడం, ఫలితం తెలకపోవడంతో ఎంతో ఉత్కంఠత నెలకొంది. చివరగా జరిగిన మ్యాచ్ లో నిజామాబాద్ 6 పాయింట్లు, మెదక్ 5 పాయింట్లు సాధించడంతో నిజామాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానం, మెదక్ జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించగా తృతీయ స్థానంలో ఆదిలాబాద్ జిల్లా జట్టు నిలిచింది. బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా జట్టు ప్రథమ, మహబూబ్ నగర్ జిల్లా జట్టు ద్వితీయ, ఆదిలాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు.

## విశిష్ట సేవలు అందించిన రామ నారాయణ

### పదవీ విరమణ సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ల



**రాయవరం, జనవరి 31 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం మండలం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో గత 33 సంవత్సరాలుగా సేవలందించిన వి.రామనారాయణ పదవీ విరమణ కార్యక్రమం రాయవరం వెలమ కళ్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ అంకితభావం సేవా నిరతి తో పనిచేసి,ఎంతో మంది మన్ననులు పొంది, ఉత్తమ సేవా అవార్డులు పొంది, రాయవరం మండలం ఇంజనీరింగ్ విభాగం లో అత్యుత్తమ సేవలు అందించారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ మండల అభివృద్ధి అధికారిని కీర్తి స్పందన, మండల రెవెన్యూ అధికారి ఐ.పి.శెట్టి, జడ్పిటిసి నల్లమిల్లి మంగతాయారు వెంకటరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ మండలాల గ్రామ సచివాలయాల సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**ఉప్పల్, జనవరి 31 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తులు కారణంగా ఫిబ్రవరి 1వ తేదీ శనివారం 11 కె.వి.విజయపురి కాలనీ, సరస్వతి నగర్ ఫీడర్ ల పరిధిలో ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగయత్ విద్యుత్ శాఖ ఏఈ బి కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఆ సమయంలో విజయపురి కాలనీ, ఉప్పల్ బాగాయత్, ఆరెంజ్ అర్త్ లైన్, సాయిబాబా కాలనీ, సరస్వతీ కాలనీ, సూర్య నగర్ కాలనీ, ఆర్టిఏ ఆఫీసు లైన్, నాగోల్ మెట్రో స్టేషన్ లైన్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే 11 కెవి ఉప్పల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్న 3:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏ.ఈ. తెలిపారు. ఆ సమయంలో లక్ష్మారెడ్డి కాలనీ, విజయపురి కాలనీ, రాఘవేంద్ర నగర్, సాయి నగర్ కాలనీ, హనుమ సాయినగర్, పాత సబ్ రిజిస్టర్ ఆఫీస్ లైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధనౌక గద్దర్

### గద్దర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, జనవరి 31 (నిఘా న్యూస్):** తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన సాహిత్యం ద్వారా ఊపిరి పోసిన మహోన్నత వ్యక్తి,ప్రజా యుద్ధ నౌక, గాయకుడు దివంగత గద్దర్ అని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కొనియాడారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆయన జయంతి సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువులవైపు దృష్టి సారించకుండా ప్రతి ఒకరికీ కూడు,గూడు,నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్య పర్చారని పేరొన్నారు.తెలంగాణ జనసమితి,తెలంగాణ జనసభతోపాటు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తుచేశారు.పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని, ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవకు గుర్తింపుగా నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా తమ ప్రభుత్వం మార్చిందని తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు, వనపర్తి మార్కెట్ చైర్మన్లు ప్రమోదిని రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,గంధం రంజిత్ కుమార్,సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్,ఎండి షకిల్,నరసింహ నాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగరాయి రాజేష్,వనం మల్లేష్ యాదవ్,బీరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో జరుగు సిపిఎం సభను జయప్రదం చేయండి

### కరపత్రాలు విడుదల చేసిన సిపిఎం కార్యదర్శి మధుసూదన్ రావు



**చంద్రగిరి, జనవరి 31 (నిఘా న్యూస్):** సిపిఎం మహాసభలు నెల్లూరులో ఈ నెల ఒకటి నుంచి మూడో తారీకు వరకు నిర్వహిస్తున్నారని చివరి రోజైన మూడో తారీఖున భారీ బహిరంగ సభ జరుగుతుందని సిపిఎం కార్యదర్శి మధుసూదన్ రావు శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు.తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పాకాల మండలం పాకాలలో నాయకులు మహాసభ కరపత్రాలు విడుదల చేశారు.నెల్లూరు జిల్లా సిపిఎం కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షతన బహిరంగ సభ జరుగుతుందని బహిరంగ సభలో సిపిఎం పోలీస్ బ్యూరో సభ్యులు బృందా కారత్ కామ్రేడ్,ఎం.ఏ బేబీ,బి.వి రాఘవులు రాష్ట్ర కార్యదర్శి, శ్రీనివాసరావు కామ్రేడ్,ఎం.ఏ గఫూర్,డివి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.ఈ మహాసభలో వచ్చే మూడు సంవత్సరాల గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పెంచిన విద్యుత్ ఛార్జీల పైన పెరుగుతున్న ధరలు తదితర సమస్యలపై నిర్ణయాలు తీసుకో అన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో సంఘం నాయకులు దేవేంద్ర హరిబాబు,గజేంద్ర,రవి,నూరు,గిరి,వినాయక తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ మఠం వెజిటేబుల్ మార్కెట్ లో ఆక్రమణల తొలగింపు



**అంబర్ పేట, జనవరి 31 (నిఘా న్యూస్):** ప్రధాన రహదారుల కిరువైపులా ఫుట్ పాత్ ఆక్రమణాలపై జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణాలను తొలగిస్తూ వాహనాలు, పాదచారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంకర్ మట్ వెజిటేబుల్ మార్కెట్ లో రోడ్డు ఫుట్ పాత్ ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్యలపై ప్రజావాణిలో కమిషనర్ ఇల్లంబర్తికి ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అంబర్ పేట టౌన్ ప్లానింగ్ అధికారులు శంకర్ మట్ కూరగాయల మార్కెట్లో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పోలీస్ బందోబస్తు నడుమ రోడ్లు, ఫుట్ పాత్ లను ఆక్రమించి ఏర్పాటుచేసిన కూరగాయల బండ్లను పూర్తిగా తొలగించారు. అదేవిధంగా దుకాణాల ముందు ఆక్రమంగా ఏర్పాటు చేసిన ఇనుప షెడ్లను తొలగించారు. టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. శంకర్ మట్ లో 60 ఫీట్లు ఉన్న రోడ్డు కాస్త కూరగాయల బండ్ల ఆక్రమణలతో 30 ఫీట్లకు కూచించుకు పోయిందని స్థానికులు ఆరోపించారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, కనీసం తాము ఇళ్లలోకి వెళ్ళలేని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూరగాయల మార్కెట్ల జిహెచ్ఎంసి, ట్రాఫిక్ అధికారులు వారం వారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా పూర్తి స్థాయిలో అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# వసతి గృహాల రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే

- సమస్యలు ఉన్నచోట చదవడం ఇబ్బంది కరం
- అభివృద్ధే కూటమి ప్రభుత్వ ఎజెండా
- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, జనవరి 31 (నిఘా న్యూస్):** విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని సంస్కృత పాఠశాలకు అనుకుని నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. పాపానాయుడుపేటలో దుస్థితిలో ఉన్న ఈ వసతి గృహాన్ని శ్రీకాళహస్తికి మార్పు చేసి అన్ని వసతులు కల్పించి ప్రస్తుతం అరంభించినట్లు చెప్పారు. ఇది వరకు పాపానాయుడుపేటలోని ఆ హాస్టల్ ను సందర్శించినప్పుడు శిధిలమై దీనస్థితిలో చూసి చలించి పోయినట్లు తెలిపారు. వర్షం వస్తే తడుస్తూ ఆ భవనం ఎప్పుడు ప్రమాదానికి గురవుతుందోననే ఆందోళనలో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడపడం బాధ కలిగించిందన్నారు. దీంతో ఆ వసతి గృహాన్ని శ్రీకాళహస్తి పట్టణానికి తరలించి అన్ని వసతులతో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇదే స్థితిలో మన పిల్లలుంటే ఏంటి పరిస్థితి అని చేసిన ఆలోచనతో వచ్చిన అభివృద్దే ఇది అని పేర్కొన్నారు. ఇలా శ్రీకాళహస్తి పట్టణంలోని మహిళల హాస్టల్ ను కూడా అన్ని వసతులతో అభివృద్ధి పరచి జిల్లా కలెక్టర్ ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంకా మూడు వసతి గృహాలు ఉన్నాయని వాటిని కూడా ఇదే రకంగా అభివృద్ధి పరుస్తామని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి హాస్టల్ లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించి వారు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించేలా చేయడమే లక్ష్యమన్నారు. దుస్థితిలో కొట్టుమిట్టాడే చోట విద్యార్థులు చదువులు సరిగా కొనసాగవన్నారు. తమ పిల్లలు మంచి చదువులతో ఉన్నత స్థితిలో చూడాలనే ఆశతో తల్లిదండ్రులు ప్రభుత్వ హాస్టళ్లలో చేర్పిస్తున్నారని తెలిపారు. ఆ తల్లిదండ్రుల ఆశలు అవిరి కాకుండా చూడాలనే ఆలోచనతో పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలనే దిశగా ఈ అభివృద్ధి పనులు కొనసాగిస్తూ మహర్దశ తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే వసతి గృహాల అభివృద్ధిలో శ్రీకాళహస్తి ప్రథమ స్థానంలో నిలుస్తుందన్నారు. అభివృద్ధే అజెండాగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలను అన్ని హంగులతో అభివృద్ధిపై దృష్టి సారించి ఇప్పటికే నాలుగు వసతి గృహాల రూపురేఖలను మార్చిన ఎమ్మెల్యే విద్యార్థుల ఆశాజ్యోతిగా పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ తిరుపతి జిల్లా అధికారి చంద్రశేఖర్, ఎంఈఓ బాలయ్య,బిజెపి సీనియర్ నాయకురాలు కండ్రిగ ఉమ, టిడిపి నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నాగమల్లి దుర్గాప్రసాద్, సుప్రజ, రామకృష్ణ, కిట్టు,వినయ్, ఖాదర్ ప్రవీణ్ తదితరులు, పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక పటాన్చెరు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జనవరి 31 (నిఘా న్యూస్):** మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన జిఎంఆర్ యువసేన నాయకుడు సోహెల్ బృందం ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గా వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో చదర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం దర్గాకు చాదర్ ను సమర్పించారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, అఫ్జల్, పాండు, గూడెం విక్రంరెడ్డి, మాణిక్ రెడ్డి, మేరాజ్ ఖాన్, షకీల్, ఇమ్రాన్, మసూద్, సోహైల్, ఆదిల్, ఇర్ఫాన్, వసీం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జెనిగే అడువమ్మ కాలనీ ఆవిర్భావం

### నామకరణం బోర్డును ఏర్పాటు చేసిన కాలనీవాసులు




**బాలాపూర్, జనవరి 31 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో జెనిగే మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ కి జెనిగె ఆదువమ్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గా నామకరణం బోర్డు ను కాలనీలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ బస్సులో ఉచిత ప్రయాణం, ఐదు వందలకు గ్యాస్, ఉచిత కరెంటు వంటి పథకాలు ఇప్పటికే అమలుచేశామని అన్నారు. రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. మిగతా పథకాలు కూడా త్వరలో అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొరెడ్డి భాస్కర్ రెడ్డి పాత జిల్లేల్ గూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్, జనవరి 31 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్ ప్రధాన రహదారి కూరగాయల మార్కెట్ వద్ద గల శివాలయంలో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకాలు కుంభమేళా నుండి త్రివేణి సంగమం నుండి తీసుకువచ్చిన జల అభిషేకాలు నిర్వహించి వేద పండితులు నాగేంద్ర శర్మ పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గందె రమేష్, చందా విజయ్ కుమార్, కూర సంతోష్, దొంతుల దినేష్ ,నార్ల శ్రీనివాస్, మేడిచెట్టి రాజు ఆర్యవైశ్య మహిళ ఆర్యవైశ్య సభ్యులు పప్పుల శ్రీనివాస్, గంప సుధాకర్, గందె కేశయ్య, ఇరుకుల రాజు, ఉప్పల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ లో బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట

### దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**రామచంద్రాపురం, జనవరి 31 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కామారతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించు కోవాలని కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా పరమత సహనాన్ని పెంపొందిస్తూ ఆలయాలు చర్చిలు మసీదులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆదర్శ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్యామ్ రావు, ఉమేష్, శ్రీనివాస్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మార్కండేయ జయంతి

### ఆకట్టుకున్న ఒగ్గు కళాకారుల నృత్యాలు



**అంబర్ పేట, జనవరి 31 (నిఘా న్యూస్):** సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాగ్ అంబర్ పేట్ పోచమబస్తీలో శుక్రవారం శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు, పల్లకీసేవా కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని ఉదయం గణపతిహెూమం, అనంతరం మార్కండేయ పూజను నిర్వహించారు. అనంతరం పోచమ్మబస్తీ నుంచి పాములబస్తీ, భరత్ నగర్,రెడ్ బిల్డింగ్, అయ్యప్ప టెంపుల్, శివంరోడ్డు, శారదానగర్ మీదుగా మార్కండేయ స్వామి పల్లకీ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుల నృత్యాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారి విన్యాసాలు అలరించాయి. మార్కండేయుని కథను కూడా కళారూపాల రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, ఆధ్యాత్మిక వేత్త చందర్ పాల్ బాబా, ప్రముఖ న్యాయవాది జి.ఎల్.నరసింహారావు, అఖిల భారత పద్మశాలి సంఘం ఇంజనీర్స్ విభాగ్ వింగ్ అధ్యక్షుడు డా.పుట్ట పాండురంగయ్య, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు పగిడిమర్రి హరి, అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ఉపాధ్యక్షుడు ఎ.అంజయ్య, డీడీ అండ్ సీఈ కాలనీ అధ్యక్షుడు చిలువేరు యాదగిరి, పులిపాటి శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకులు పోరండ్ల శారద, గందెమల్లి శ్రీనివాస్, ఎస్.నర్సింగ్ రావు, సిలివేరు జయసింహ, తీగల నరేందర్, నాగుల రాజేందర్, కాశి, వనం రమణ, ఎం.సతీష్ ముదిరాజ్, పి.పురుషోత్తం, బబ్లూ, అసోసియేషన్ ప్రతినిధులు రచ్చ లావణ్య, శశాంక్, పోచయ్య, ప్రవీణ్, నాగేష్, భాగ్యలక్ష్మీ, వై.శ్రీను, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమ నిర్మాణాలు, ఫుట్ పాత్ కబ్జాలపై స్పెషల్ డ్రైవ్

### అంబర్ పేట టౌన్ ప్లానింగ్ ఏసిపి రామిశెట్టి దేవేందర్



**అంబర్ పేట, జనవరి 31 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అంబర్ పేట -16 సర్కిల్ లో పరిధిలో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అక్రమ కట్టడాలు, రోడ్లు, ఫుట్ పాత్ ఆక్రమణలపై చర్యలు తీసుకుంటున్నట్లు టౌన్ ప్లానింగ్ ఏసిపి రామిశెట్టి దేవేందర్ తెలిపారు. శుక్రవారం ఏసిపి దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ క్రిష్టయ్య మీడియాతో మాట్లాడారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ లా ఆదేశానుసారం అక్రమ భవన నిర్మాణాలు, రోడ్లు, ఫుట్ పాత్ లా ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల గోల్నాక శాంతినగర్, కాచిగూడ నింబోలిఅడ్డా తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు ఏసిపి తెలిపారు. తాజాగా శుక్రవారం నల్లకుంట శంకర్ మట్ కూరగాయల మార్కెట్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పోలీస్ బందోబస్తు నడుమ రోడ్లు, ఫుట్ పాత్ లను ఆక్రమించి ఏర్పాటు చేస్తున్న దుకాణాలను, తోపుడుబండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. త్వరలో సర్కిల్ పరిధిలోని మరికొన్ని ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆక్రమణాలను తొలగించనున్నట్లు ఏసిపి వెల్లడించారు. రోడ్లు, ఫుట్ పాత్ ఆక్రమణలపై పౌరులు జిహెచ్ఎంసి కి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## సంస్కృతిని ఆచరించి దేశ ప్రతిష్టను పెంచండి





- భారతీయ సంస్కృతి అన్ని సంస్కృతులకు మాతృక
- మల్లాలమ్మ దేవస్థానంలో టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమం
- కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులుడా. మల్లు వేంకటరెడ్డి

**కర్నూలు, జనవరి 31 (నిఘా న్యూస్):** ప్రపంచంలోని అన్ని సంస్కృతులకు మాతృక భారతీయ సంస్కృతి అని, అటువంటి భారతీయ సంస్కృతిని కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా అందరూ ఆచరించడమంటే దేశ ప్రతిష్టను పెంచడమే నని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని పట్టణం, మేదరగేరిలో వెలసిన శ్రీ మల్లాలమ్మ దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక , సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమంతో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో పలువురు ధార్మిక ప్రముఖులు ప్రసంగించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై గీతా ప్రచారకులు యం. నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎన్.భీమిరెడ్డి, మల్లాలమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు తిరుమలేశ్, యం.ఎస్. రాజు, యం.బి.బాబు, యుం.బి.రఘు, యం.ఎస్.రఘు, యం.ఎస్. బాబు, యం.బి. నరేశ్, రామాంజనేయులు, తిమ్మప్ప, రాజు ధర్మ ప్రచారకులు మహేశ్ శర్మ, సీతారాములు, సత్యనారాయణ, హరిసర్వోత్తమ రెడ్డి, సోమిరెడ్డి, భీమలింగేశ్వర రెడ్డి, వి.హిం.ప. మహిళా మండలి ప్రముఖులు రాధారెడ్డి, అరుణా రెడ్డి, లలితమ్మ, లక్ష్మీ, అనుపమ, నాగరత్నమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్



**ముస్తాబాద్, జనవరి 31 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ తెలంగాణ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులు అభిరుచిని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. చదువుపై మక్కువతో చదివితే మంచి ఫలితం వస్తుందని, సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో చదవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం టాలెంట్ టెస్ట్ లో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ప్రథమ స్థానం జి. సాయి ప్రియ ద్వితీయ స్థానంలో గంప మైథిలి తృతీయ స్థానంలో ఎల్ గణేష్ జెడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాల పోత్గల్ విద్యార్థి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ ఫోరం మండల కన్వీనర్ మనోహర్ రాజ్ ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి డి రవీందర్ ఎం భూపతి రాములు, వంశీధర్, సుధాకర్ జయశ్రీ ,నీరజ తదితరులు పాల్గొన్నారు.




నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా నుండి రత్న నగర్ వరకు రూ.44.50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ మెరీడియన్ పనులను ప్రారంభించిన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ వై.అమృత తదితరులు.
*-అంబర్ పేట, జనవరి 31 (నిఘా న్యూస్):*

## వలిగొండలో రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

### కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు దేగల



**వలిగొండ, జనవరి 31 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కంచనపల్లి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఫిబ్రవరి రెండవ తేదీ ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దేగల అంజయ్య యాదవ్ కోరారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 2 గంటల వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోచారం మాజీ వైస్ ను సన్మానించిన కేటీఆర్



**ఘట్ కేసర్, జనవరి 31 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ననావత్ రెడ్యా నాయక్ కు శుక్రవారం తెలంగాణ భవన్ లో కల్వకుంట్ల తారక రామారావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జనవరి 26 మున్సిపాలిటీ కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్పొరేషన్, మేయర్లు, డిప్యూటీ మేయర్ల కు, మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం తెలంగాణ భవన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ కు ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, మోటుపల్లి శ్రీనివాస్, కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చర్యలు

### పాకాల సి.ఐ.ఎం.సుదర్శన్ ప్రసాద్





**చంద్రగిరి, జనవరి 31 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపైన కఠినమైన చర్యలు తప్పవని శుక్రవారం పాకాల సిఐ ఎం.సుదర్శన్ ప్రసాద్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పాకాల మార్కెట్ యార్డ్,రైల్వే గ్రౌండ్,పరిసర ప్రాంతాలలో పాకాల సి.ఐ ఎం.సుదర్శన్ ప్రసాద్,ఎస్.ఐ యం.ఎన్.సంజీవరాయుడు, సిబ్బందితో కలిసి వెల్లి,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని బ్యానర్ ని ఏర్పాటు చేశారు. కొంతమంది ఆకతాయిలు మద్యం సేవిస్తూ అగాంత చర్యలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో పాకాల పంచాయతీ సిబ్బందితో కలిసి కంపచెట్లను,ముళ్ళ పొదలను శుభ్రం చేసి అక్కడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి హెచ్చరికలను జారీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిని ఉపేక్షించేది లేదు. వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అజాతశత్రువు ఎంఈఓ సుధాకర్ రెడ్డి

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరు, జనవరి 31 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల, యాలాల విద్యాధికారి సుధాకర్ రెడ్డి ఉద్యోగ పదవీ విరమణ పొందడంతో పి ఆర్ టి యు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి కి తాండూరు పట్టణ కేంద్రంలోని ఎస్విఆర్ గార్డెన్ లో ఉద్యోగ పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, నాయకులు సుభద్ర పటేల్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిధిలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డికి, దంపతులకు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా




ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి విద్యాపరంగా విద్యార్థులకు విద్యా సేవలు అందించడంలో ముందు వరుసలో ఉండేవారని, వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులపై కోపం చేయకుండానే, సుతిమెత్తంగా వారితో మాట్లాడి ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించడానికి కృషి చేసే వారని, వారి సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. వారు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, అజాత శత్రువుగా పేరుపొందారని వెల్లడించారు. ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, సమాజాన్ని సన్మార్గంలో తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షులు వెంకటరెడ్డి, బషీరాబాద్ మండల పి ఆర్ టి యు అధ్యక్షులు నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు రవికాంత్, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిధిలోని ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల మరణానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం

- గాయపడి కాలు కోల్పోయిన మహిళకు నష్టపరిహారం అందించాలి
- ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ షరతును ఎత్తివేయాలి
- మృతుల కుటుంబాలకు 30 లక్షల నష్టపరిహారం చెల్లించాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**వరంగల్, జనవరి 31 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌవర్ధనగిరిలో ఉపాధి హామీ పనిచేస్తూ అధికారుల నిర్లక్ష్యానికి బలైన ఇద్దరు మాహిళ కూలీ కుటుంబాల మరణానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని మృతుల కుటుంబాలకు 30 లక్షల చొప్పున, ప్రమాదంలో గాయపడి కాలు కొల్పోయి నరక యాతన పడుతున్న మహిళ కూలీ కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం అందించాలని దళిత బహుజన



ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా అక్కన్న పేట మండలం గొవర్ధనగిరి సంజివరాయిని గుట్ట కింద పని చేస్తున్న సమయంలో జరిగిన ప్రమాద సంఘటనలో కాలు కోల్పోయి చికిత్స పొందుతున్న స్వరూపను యంజియంలో డిబిఎఫ్ బృందం పరమార్శించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్, నరేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రదేశం ,జరుగుతున్న పనులపై అధికారుల కనీస పర్యవేక్షణ లేకపొవడం వల్లనే ప్రమాదం జరిగిందని కూలీల మరణించిన సంఘటనపై న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఇ ఘటన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఇద్దరు మహిళ కూలీలు,అయిదుగురు కూలీలు గాయపడ్డప్పటకి ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ సంఘటనా స్థలాన్ని సందర్శించక పొడం తగదన్నారు.రాష్ట్ర మంత్రి, కలెక్టర్ వెంటనే



బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన మహిళల కుటుంబానికి,గాయపడి కాలు కొల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని,బాధిత కుటుంబాలకు ఉపాధి కల్పించాలని, మమత,స్వరూప పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకొవాలన్నారు. స్వరూపకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. గాయాల పాలైన మరో నాలుగు కుటుంబాల కు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు. వారు పని చేయలేరు కాబట్టి వంద రోజుల వేతనం ఒకెసారి చెల్లించాలని కొరారు. రైతు భీమా లాగా కూలీలకు పది లక్షల భీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. ఇకనైన ఇందిరమ్మ ఆత్మీయ భరొసా పథకానికి ఉపాధి హమి షరతును ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పాల్గొన్నారు.

# రేపు పుంగనూరులో జనసేన బహిరంగ సభ

- హాజరు కానున్న జనసేన రాష్ట్ర కార్యదర్శి కొణిదెల నాగబాబు
- చంద్రగిరి నియోజకవర్గ నాయకురాలు బీగాల అరుణ

**చంద్రగిరి, జనవరి 31 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం, జడ్పిహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో నియోజవర్గ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే జనసేన పార్టీ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ హాజరవుతారని చంద్రగిరి నియోజకవర్గ నాయకురాలు బీగాల అరుణ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ తరఫున




ప్రాతినిధ్యం వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు కుటుంబ సభ్యులు భారీగా విచ్చేసి జయప్రదం చేయాలని బీగాల అరుణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి మొగరాల నాసీర్,చంద్రగిరి మండలం అధ్యక్షుడు బొమ్మల కిషోర్, ఎర్రవారి పాళ్యం మండలం అధ్యక్షులు ముండ్లపాటి మురళి,తిరుపతి అర్బన్ మండల అధ్యక్షులు బాల రాయల్,చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులు దూది జస్వంత్, చంద్రగిరి మండలం ఉపాధ్యక్షుడు రాపూరి రాకేష్,చంద్రగిరి మండల కార్యదర్శి మహబూబ్ బాషా,తాహీర్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం





**బాలాపూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** బాలాపూర్ మండలం జిల్లెలగూడ గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పూజలను వేద పండితులు ఘనంగా నిర్వహించగా ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం పంచామృతాభిషేకంతో ప్రారంభించి గణపతి పూజ, నవగ్రహా శాంతి హెూమం, సామూహిక కుంకుమార్చన, పూర్ణాహుతి చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు వేకువజామున మీర్పేట్ కాశీ నర్మదేశ్వర ఆలయం నుండి అమ్మవారి చిత్రపటంతో ఆర్యవైశ్య మహిళలు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు పాదయాత్రగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, బిళ్లకంటి కిరణ్ కుమార్, దేవస్థాన కమిటీ చైర్మన్ తెరేటి పల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షుడు పచ్చి పులుసు శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్, కోశాధికారి గందే వెంకటేశ్వర్లు, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు గందె వనజ మేనేజ్మెంట్ ట్రస్ట్ సభ్యులు, ఆలయ డైరెక్టర్లు, ఆలయ నిర్మాణ దాతలు, మండలంలోని ఆర్యవైశ్య కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం






**దమ్మపేట, జనవరి 31 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వాసవి మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. తొలుత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి ఉదయం పంచామృత అభిషేకం అనంతరం ఎనిమిది గంటలకు 102 మహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సభ్యులు దమ్మపేట ప్రధాన వీధుల్లో వాసవి మాత జెండాలతో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం విచ్చేసిన భక్తులందరికీ నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టౌన్ ప్రెసిడెంట్లు పసుమర్తి రామభద్రం, ధారా ప్రసాద్ ,వాసవి క్లబ్ అధ్యక్షులు మండవెల్లి సురేష్, సంఘం పెద్దలు పైడి వెంకటేశ్వరరావు, ధారా యుగంధర్, మల్లికార్జున రావు, మాడ లక్ష్మీ నారాయణ, సంఘం సభ్యులు చారు గుండ్ల ప్రదీప్, సాయిరాం, అడపా సాయి, వెంకటేశ్వరరావు, దొడ్డ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

### స్పందనలో రఘు చరణ్ వల్లంకొండ జన్మదినోత్సవం

**గన్నవరం, జనవరి 31 (నిఘా న్యూస్):** గన్నవరం మండలం, దావాజిగూడెంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రం (వికలాంగుల పాఠశాల) లో శుక్రవారం ఐర్లాండ్ లో ఉంటున్న ప్రవాస భారతీయుడు రఘు చరణ్ వల్లంకొండ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత మాట్లాడుతూ ప్రవాస భారతీయుడు ఐర్లాండ్ దేశంలో ఉంటున్న రఘు వల్లంకొండ స్పందన మానసిక వికాస కేంద్రంలో దివ్యాంగుల మధ్యలో జరపడం ఎంతోమందికి ఆదర్శమని ఆమె అన్నారు. రఘు చరణ్ విదేశాలలో ఉన్నప్పటికీ సొంత గడ్డపై ఉన్న మమకారంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మానవత్వానికి నిదర్శనమని రజిత వెంకట్ అన్నారు. స్పందనలో పది సంవత్సరాల నుండి మానసిక దివ్యాంగులకు ఉచితంగా విద్యా, వైద్య, రవాణా భోజన సౌకర్యాలు అందించడం జరుగుతుందని మరిన్ని సేవా కార్యక్రమాలు




చెయ్యటానికి రఘు చరణ్ లాంటి వారు ముందుకు వచ్చి తోడ్పాటు అందించినట్లు అయితే మరిన్ని సేవలు చేయగలగమని రజిత వెంకట్ ఆకాంక్షించారు. అనంతరం స్పందన బాలలకు భోజన నిమిత్తం రూ.10,500లు విలువ చేసే నిత్యావసరాల వస్తువులు, బిర్యానీ విందు, కేకు, స్వీట్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా రఘు వల్లంకొండ కి మారుతి ఎలక్ట్రికల్ అధినేత రాంబాబు పవన్ (నాని) లకు సంస్థ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, జనవరి 31 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా కొలువైన అమ్మ వారిని శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో జాతర పరిసరాలు కలియ తిరుగుతూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరచారు,ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.


## ఉత్తమ ఆంకాలజిస్ట్ అవార్డుకు ఎంపికైన ప్రొ.డా.గీతా నాగశ్రీ



**హైదరాబాద్, జనవరి 31 (నిఘా న్యూస్):** గత 25 ఏళ్లుగా క్యాన్సర్ నివారణకై కృషి చేస్తున్న ప్రముఖ ఆంకాలజిస్ట్, తెలంగాణలో మొదటి, ఏకైక ఎంసిహెచ్ డిగ్రీ అర్హత పొందిన లేడీ సర్జికల్ ఆంకాలజిస్ట్ ప్రొఫెసర్ డా.గీతా నాగశ్రీకి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఫిబ్రవరి 4న ద బెస్ట్ ఆంకాలజిస్ట్ అవార్డ్-25 ఎంపిక చేస్తున్నట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ సెక్రెటరీ జనరల్ డా.కేపీ హేమంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ దర్బార్ హాల్లో క్యాన్సర్ పై జరిగే సదస్సులో యూనివర్సిటీ చాకలి ఐలమ్మ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ చాన్స్ లర్ ప్రొ.సూర్య ధనంజయ్, ప్రముఖ విద్యావేత్త నేషనల్ అడ్వైజర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ సభ్యులు డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని అవార్డు ప్రధానం చేస్తారని తెలిపారు.

## గన్నవరంలో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



**గన్నవరం, జనవరి 31 (నిఘా న్యూస్):** గన్నవరం నియోజకవర్గంలో వాసవి నగర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరంలో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పల్లపోతు ఫణి కుమార్, అనిలా దంపతులు అమ్మవారికి కిరీటం బహుకరించారు. అనంతరం ఆలయంలో అమ్మవారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరం ప్రెసిడెంట్ కందగడ్డల కృష్ణారావు, వాసవి మిత్ర గన్నవరం ప్రెసిడెంట్ కందగడ్డల నాగ రాము, మడుపల్లి బాల కృష్ణారావు, గోంట్ల బాల శంకర్, గోంట్ల యజ్ఞ నారాయణ, శ్రీకాకుళపు సాయి, అనిల్, జితేంద్ర, లక్ష్మణ్, తాడికొండ పవన్, సాగర్, పృధ్వి, గోపేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేటలో తగ్గనున్న ఎంపీటీసీల సంఖ్య



**అశ్వారావుపేట, జనవరి 31 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట పట్టణం మున్సిపాలిటీ గా మారిన నేపద్యంలో అశ్వారావుపేట మండలంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్యలో మార్పులు చోటుచేసుకున్నాయి. దీనితో అశ్వారావుపేట మండల పరిధిలోని గతంలో పాత పేరాయిగూడెం, ఉట్లపల్లి కలుపుతూ వేధాంతపురంను వినాయకపురంలో కలుపుతున్నట్టు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రకటన విడుదల చేశారు. అట్టి మార్పులపై అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా సమర్పించాలని కోరారు. అలానే గతంలో మండల పరిధిలో మొత్తం 17 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అశ్వారావుపేట మున్సిపాలిటీగా మారిన నేపద్యంలో ఆరు ఎంపీటీసీ స్థానాలను తొలగిస్తూ 11 ఎంపీటీసీ స్థానాలుగా కుదించినట్టు తెలిపారు.



పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ స్కూల్ హెడ్ మాస్టర్ టీ.రామయ్య రిటైర్మెంట్ వేడుకకు మాజీ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై రామయ్యను శాలువాతో సత్కరించారు. ఈ వేడుకలో ఎంఇఓ శ్రీనివాస్, మేడిపల్లి హెడ్ మాస్టర్ సత్యప్రసాద్, పీర్జాదిగూడ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

*-పీర్జాదిగూడ, జనవరి 31 (నిఘా న్యూస్):*

# జెయింట్ వీల్స్ రేట్లు తగ్గించండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు



**మధిర, జనవరి 31 (నిఘా న్యూస్):** దక్షిణ కాశీగా పేరొందిన ఖమ్మం జిల్లా మధిర శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో ఫిబ్రవరి 26 నుండి జరిగే మహాశివరాత్రి జాతర ఘనంగా జరిగేలా అధికారులు చూడాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు. శుక్రవారం రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెయింట్ వీల్స్ కి పెద్దలకి పిల్లలకి 100 రూపాయలు, ఇతర పిల్లల ఆటల ఐటమ్స్ కి 50 రూపాయలు అధికారులు నిర్వహించారు. దీనిపై స్పందించిన బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, తెలుగు రెండు రాష్ట్రాల నుంచి మధిర మహాశివరాత్రికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని దీనిని ఆసరా చేసుకొని భక్తుల నుండి అధిక రేట్లు వసూళ్లు చేయడం సరి కాదని ప్రకటించిన రేట్లను పెద్దలకు 75 రూపాయలు, పిల్లలకు 50 రూపాయలు నిర్ణయించిన రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# ఆర్చరీ, జూడో విభాగంలో..

### వరంగల్ పోలీసులకు పథకాల పంట



**వరంగల్, జనవరి 31 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాలో తేది 28 జనవరి 2025 నుండి జరిగుతున్న మూడవ తెలంగాణ పోలీస్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 లో ఆర్చరీ విభాగంలో వరంగల్ కమిషనరేట్ నుంచి ఇండియన్ రౌండ్ కేటగిరీలో గైక్వాడ్ అనిల్ కుమార్ ఎస్సై, ముత్యం రాజేందర్ ఎస్సై లక్కాకుల రాహుల్ కానిస్టేబుల్ లు మూడు స్వర్ణ పథకాలు, ఒక రజతం, ఒక కాంస్య పథకాలు గెలుపొందారు. ఈ సందర్భంగా రంగసాయిపేట ప్రాంతానికి చెందిన లకాకుల రాహుల్ కానిస్టేబుల్ రాష్ట్రస్థాయి ఆర్చరీ విభాగంలో కాంస్య పథకం రంగసాయిపేట ప్రాంతానికి చెందిన బొల్లపల్లి చంద్రశేఖర్ జూడో విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. వీరికి 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహా రాములు సేవా సమితి గౌరవ సభ్యులు తదితరులు అభినందనలు తెలిపారు.

# గుండు కామేశ్వర్ రావుకు పదవి విరమణ సన్మానం



**వరంగల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** జిల్లా పరిషత్ హై స్కూల్ ఈదుల పూసలపెల్లి, మహబూబాబాద్ జిల్లాలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పనిచేస్తున్న, గుండు కామేశ్వర్ రావు 36 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకొని పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిగిరి కుమారస్వామి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎలుగు రవికుమార్ మాచవరం మధుకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరయ్య, ఏపీసి అధ్యక్షురాలు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బోడుప్పల్ కమిషనర్ గా శైలజ బాధ్యతల స్వీకరణ



**బోడుప్పల్, జనవరి 31 (నిఘా న్యూస్):** బోడుప్పల్ నగర పాలక సంస్థ నూతన కమీషనర్ గా ఎ.శైలజ భాధ్యతలు చేపట్టడం జరిగినది. జిఎచ్ఎంసి సంతోష్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఎ.శైలజ బోడుప్పల్ నగర పాలక సంస్థకు రావడం జరిగినది. ఇప్పటి వరకు కమీషనర్ గా భాధ్యతలు నిర్వహించిన జి.రామలింగం బదిలీ పై భువనగిరి మున్సిపాలిటీ కి వెళ్లడం జరిగినది.

# బీఆర్ఎస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రా రెడ్డి



**పెబ్బేరు, జనవరి 31 (నిఘా న్యూస్):** ప్రజా పాలన రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమని పెబ్బేరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని,ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామసభల ద్వారా తెల్ల రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడం జరిగిందని,ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు 5 లక్షలతో నిర్మించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, రైతు భరోసా ఎకరానికి 12 వేలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ భూమిలేని నిరుపేదలకు 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ పాలనను చూసి ఓర్వలేక పిచ్చి ఆలోచనలతో బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి ఎలాంటి అభివృద్ధి చేస్తా లేదని ఆరోపణలు చేయటం సరికాదని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి వెళ్లి తిరగండి అభివృద్ధి కనిపిస్తుంది. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుస్తుంది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గెలిచిన నెల రోజులలో ప్రతి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మించడం జరిగిందని, గ్రామాలలో సోలార్ విద్యుత్ దీపాలు గురుకుల పాఠశాల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే, మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్ గృహజ్యోతి ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అతికొద్ది కాలంలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించటం జరిగిందని అన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికే కాంగ్రెస్ మద్దతు

### ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం



**కరీంనగర్, జనవరి 31 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో నాలుగు జిల్లాల్లో సందడి నెలకొంది. అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కావడంతో ఈ స్థానంలో ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటివరకు ఈ స్థానంలో ఎమ్మెల్సీగా జీవన్ రెడ్డి కొనసాగారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. 2019లో ఎన్నిక అయిన ఆయన పదవీకాలం ఇటీవలే ముగిసింది. దీంతో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో జనవరి 29 నుంచే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవడానికి ఇప్పటినుంచే సమాయత్తమవుతున్నారు. 2019 సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా.. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన జీవన్ రెడ్డి గెలుపొందారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. దీంతో కాంగ్రెస్ టికెట్ దక్కించుకుంటే గెలుపు సునాయాసమని చాలామంది భావిస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ మద్దతు కోసం ఇప్పటికే చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కాంగ్రెస్ సపోర్ట్ చేసే ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఆయన సీఎం రేవంత్ రెడ్డి తో సహా పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులను కలిశారు. అయితే అధిష్టానం నుంచి మాత్రం ఇప్పటివరకు గ్రీన్ సిగ్నల్ రాలేదు. తాజాగా ఎన్నికల షెడ్యూల్ రావడంతో కాంగ్రెస్ తరపున పోటీ చేసేవారి పేరును ప్రకటించే అవకాశం ఉన్నది. దీంతో ఆయనకే టికెట్ కన్ఫామ్ అని వినిపిస్తోంది. మరోవైపు కొందరు కాంగ్రెస్ మద్దతు కోసం ఆశపడి భంగా పడిన వారు రకరకాలుగా ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ పెద్దలకు ముడుపులు అప్పజెప్పి టికెట్ తెచ్చుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నందువల్ల మద్దతు ఉంటే గెలుపు ఖాయమని కొందరు అనుకుంటున్నారు. ఇందుకోసం ఎంతకైనా డబ్బులు చెల్లించడానికి రెడీ అవుతున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణల మధ్య కాంగ్రెస్ మద్దతు ఎవరికి ఉంటుందో చూడాలి.

# నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో.. సిఆర్పిఎఫ్ ఫ్రెండ్లీ పోలీసింగ్





**చింతూరు, జనవరి 31 (నిఘా న్యూస్):** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జి 228 బి యన్ ఆధ్వర్యంలో సుక్మా జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత గ్రామ పంచాయతీ అయిన బండాకు చెందిన ముర్లిగూడ గ్రామంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. మావోయిస్టుల నిర్మూలనతో పాటు, గ్రామస్తుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి, వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. 228 సిఆర్పిఎఫ్ కమాండెంట్ లతీఫ్ కుమార్ సాహు ఆధ్వర్యంలో, మురలీగూడ క్యాంపులో 2025 సంవత్సరపు మొదటి సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఇందులో భాగంగా, మురలీగూడ, మంగళగూడ, బండ, ఇట్కల్ ప్రజలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. బండ పంచాయతీలో ఈ సందర్భంగా గ్రామీణ మహిళలకు చీర, కుండ, హండీ, సోలార్ లాంతరు, పురుషులకు లుంగీ, టవల్‌తో పాటు గడ్డపార, గైటీ, వాటర్ డ్రమ్ములను రైతులకు, పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్, ప్లేట్, గాజులు పంపిణీ చేశారు. మురలీగూడ, మంగల్‌గూడ, బండ, ఇట్కల్ సమీప గ్రామాలకు చెందిన సుమారు 250 మంది గ్రామస్తులకు వాలీబాల్, క్రికెట్ బ్యాట్‌లు, టెలివిజన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 228వ కార్ప్స్ కమాండెంట్, సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ లతీఫ్ కుమార్ సాహు, డిప్యూటీ కమాండెంట్ అమిత్ అతుత్, అజిత్ కుమార్ సింగ్, జి/228 గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కె. సహాయ కమీషనర్ పాపారావు, బండ పంచాయతీ సర్పంచ్ కార్యదర్శి పాఠశాల యక్ష తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డికి ఘన సన్మానం

### పిఆర్టియు మండల అధ్యక్షులు నరసింహారెడ్డి



**తాండూరు, జనవరి 31 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి ఉద్యోగ పదవీ విరమణ పొందడంతో తాండూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ వి ఆర్ గార్డెన్ లో బషీరాబాద్ మండలం పి ఆర్ టి యు మండల శాఖ, మండల పిఆర్టియు అధ్యక్షులు నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయులు మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డికి, దంపతులకు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు.

# ఏఐఎస్ఎఫ్ డైరీని ఆవిష్కరించిన కాంగ్రెస్ నేత తుంగతుర్తి



**మేడిపల్లి, జనవరి 31 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఏఐఎస్ఎఫ్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ విద్యా రంగంలో సంఘటిత చైతన్యం ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరచడం అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజహితానికి దోహదపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు కొత్తపేట సాయికుమార్, సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


# ఎల్ఐజీలో రాజశేఖర్ కు ఘన సన్మానం



**ఘట్ కేసర్, జనవరి 31 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు మాజీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ పదవి కాలం పూర్తి అవ్వడంతో శుక్రవారం రాత్రి ఎల్ఐజీ కాలనీలో కాలనీవాసులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘన సన్మానం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ఈ కాలనీ ప్రజలతో అనుబంధం చాలా గొప్పదని ఆయన కొనియాడారు. కాలనీలో ఎన్ని సమస్యలు ఉన్నా సామరస్యంగా పరిష్కారం చేసుకుందామని తెలిపారు. కాలనీ ప్రజలందరూ కలిసి ఉంటే కలదు సుఖమని వారు వివరించారు. ఓటు వేసి ఈ స్థానంలో నిలబెట్టిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముందు ముందు కూడా మంచి నాయకుని ఎన్నుకొని కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ మాజీ సర్పంచ్ బాలగోని చిన్న నర్సింహులు గౌడ్. కాలనీ సీనియర్ సిటిజన్ విజయ భాస్కర్, కాలనీ మాజీ అధ్యక్షులు అర్జున్ యాదవ్, నాయకులు ఆంజనేయులు గౌడ్, రాజు యాదవ్, కాశీనాథ్ యాదవ్, బుచ్చన్న, శ్రీకాంతా చౌదరి, రాజు, రవి, ఉమా శంకర్, ధనంజయ్, ప్రశాంత్, లతా, కళ్యాణి, వనజ, పద్మ, సులోచన, పండిత్ జీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# రంగన్నగూడెం వ్యవసాయ భూముల విలువ పెంచాలి

- కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కు ఆళ్ళ విజ్ఞప్తి
- లబ్ధిదారుల నుంచి ఫీజులు ఎక్కువ వసూలు చేయటంపై ఆగ్రహం



**బాపులపాడు, జనవరి 31 (నిఘా న్యూస్):** బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఉన్న వ్యవసాయ భూములకు మార్కెట్ విలువ పక్క గ్రామాలతో పాటు కనీసం ఎకరానికి 30లక్షల రూపాయలు తక్కువ కాకుండా పెంపుదల చేయాలని గత నెలలో రంగన్నగూడెం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరి లక్ష్మినారాయణ, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు తదితరులు మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ జిల్లా రిజిస్ట్రార్ కు వ్రాత పూర్వకంగా విజ్ఞప్తి చేసిన మీదట ఆ లేఖను జిల్లా మార్కెట్ విలువల రివిజన్ కమిటీకి పంపి దాని ఎండార్సుమెంట్ ను ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుకు పంపగా ఆ కాపీని ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకుని బాపులపాడు మండలం, కానుమోలు సబ్ రిజిస్ట్రారు కార్యాలయములో సబ్ రిజిస్ట్రార్ డి. జయరాజును కలవటానికి శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వెళ్ళగా "నాకు ఇప్పుడు కుదరదు, 5 గంటల తరువాత రమ్మని ఒక డాక్యుమెంట్ రైటర్ తో కబురు పంపగా దీనిమీద వెంటనే ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు సబ్ రిజిస్ట్రారు దగ్గరకు వెళ్ళి తాను ఉమ్మడి కృష్ణాజిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన ప్రజాప్రతినిధిగా ఉన్నానని కనీసం ప్రజా ప్రతినిధులను గౌరవించటం నేర్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎండార్సు మెంట్ కాపీని సబ్ రిజిస్ట్రారుకు అందించినారు. అనంతరం కానుమోలులో ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ కానుమోలు సబ్ రిజిస్ట్రారు పనితీరు చాలా అధ్వాన్నంగా ఉందని, కనీసం ప్రజా ప్రతినిధులను గౌరవించటం అతనికి తెలియదని, ఒక ప్రక్కన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో వాట్సప్ గవర్నెన్స్ లాంటి కొత్త ప్రక్రియలను తీసుకువచ్చి ప్రజలకు జవాబుదారీతనాన్ని పెంచుతుంటే ఇలాంటి అధికారుల వలన రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, దీన్ని సహించేది లేదని అన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ సమయంలో రిజిస్ట్రేషన్ వాల్యూ మీద 6.5శాతం రిజిస్ట్రేషన్ ఫీజు కింద ఒక శాతం యూజర్ చార్జీ మొత్తం కలిపి 7.5 శాతంతో రైతులకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం క్రయవిక్రయాలు పారదర్శకంగా చేస్తుంటే కానుమోలు సబ్ రిజిస్ట్రారు జయరాజు కొంతమంది డాక్యుమెంట్ రైటర్‌లను ఒక ముఠాగా ఏర్పాటు చేసి లబ్దిదారుల నుంచి 1.5 శాతం అదనంగా మామూళ్ళ రూపంలో వసూలు చేసి మొత్తం రైతుల దగ్గర నుంచి వివరాలు చెప్పకుండా 9 శాతం వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, దీనిని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ద్వారా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కానుమోలు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో క్రయవిక్రయాలు పారదర్శకంగా జరగటానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

## ఫిబ్రవరి 7 న... చరిత్రలో నిలిచేలా లక్ష డప్పుల ప్రదర్శన

**ఉప్పల్ రింగ్ రోడ్డులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



**ఉప్పల్, జనవరి 31 (నిఘా న్యూస్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వ ర్యంలో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు, వేల గొం తుల కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పద్మశ్రీ మందకృష్ణ కోరారు. వర్గీకరణ సాధన కోసం భారీగా చేపట్టిన లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమం జయప్రదం చేయాలని చిలుకానగర్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధులు శు క్రవారం చిల్కానగర్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు 100 డప్పులతో ప్రదర్శన నిర్వహించారు. ఉప్పల్ రింగ్ రోడ్డులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో విబి నరసింహా, పాలమాకుల నర్సింహ, వీ. రామచందర్, వి. యాదగిరి ఎం. రామచందర్, ఆర్ బలరాం, బొల్లం లక్ష్మణ్, డాక్టర్ అశోక్, చంద్రయ్య, పీ కిష్టయ్య, ఎం నాగయ్య, యాదగిరి, పల్లె నర్సింగరావు, పల్నాటి రమేష్ తదితరులు తోపాటు వందలాది మంది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ పద్మ శ్రీ అవార్డు రావడం సంతోషంగా ఉందని, చిల్కానగర్ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్న ట్లు తెలిపారు. అలాగే వర్గీకరణ సాధన కోసం భారీగా చేపట్టిన లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమం ఎమ్మార్పీఎస్ పోరాట ఉద్యమంలో మరోసారి చరిత్రలో చిరస్థాయిగా నిలవబోతుందని పేర్కొన్నారు.

## సిపిఐ నాయకులపై కేసు కొట్టివేత



**ఖమ్మం, జనవరి 31(నిఘా న్యూస్):** విధులకు ఆటంకం కలిగించారని 16 మంది సిపిఐ నాయకులపై పెట్టిన కేసును ఖమ్మం అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏపూరి బిందుప్రియ శుక్రవారం కొట్టివేశారు. 2014 సంవత్సరంలో మమత సమీపంలోని సాగర్ కాలువ కట్టలపై పేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను పోలీసులు అక్రమంగా తొలగిస్తున్న సమయంలో సిపిఐ నాయకులు అడ్డుకున్నారని తమ విధులకు ఆటంకం కలిగించారని అప్పటి పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ తర్వాత కేసును కొట్టివేశారు. ఈ కేసులో ఉన్న సిపిఐ సీనియర్ నాయకులు మేకల సంగయ్య, ఎన్. రమాదేవి లు మరణించగా మిగిలిన వారిని నిర్దోషులుగా తేల్చారు. ఈ కేసులో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, నగర కార్యదర్శి ఎస్ కె.జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జక్కుల లక్ష్మయ్య, ఉపేందర్, ఎల్లయ్య, స్వర్ణ ప్రశాంత్, జి.రవి, ఎ.శివ, సామ్రాజ్యం, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. ఓరుగంటి శేషగిరిరావు ముద్దాయిల తరుపున వాదించారు.

## మూసీ నదిలో వేసి... నాలుగు వేల కేజీల నల్ల బెల్లం ధ్వంసం



**హయత్‌నగర్, జనవరి 31(నిఘ న్యూస్):** గౌరెల్లి పరిధి మూసీ నదిలో నాలుగు వేల కేజీల నల్ల బెల్లం సంచుల్ని కుమ్మరించిన (డంప్) ఆబ్కారీ సిబ్బంది. ప్రభుత్వ కఠినమైన ఆదేశాలను తుంగలో తొక్కుతూ తెలంగాణలోని పలు ప్రాంతాలకు నల్ల బెల్లాన్ని సరఫరా చేస్తున్న వ్యాపారులు దుండగులు. నల్ల బెల్లం కొన్ని రకాల రసాయన పదార్థాల కలయికతో అక్రమంగా తయారవుతున్న మత్తు పానీయాల వల్ల మందుబాబుల కాలేయము కిడ్నీలు పాడవుతున్నాయన్న హయత్ నగర్ ఆబ్కారీ అధికారులు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ (సరూర్ నగర్) ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల ప్రకారం హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ధన్వంత్ రెడ్డి పర్యవేక్షణలో ఎక్సైజ్ ఎస్సై జి.సరళ ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్ రమేష్ శేఖర్ లు వివిధ కేసులలో పట్టుబడిన నల్ల బెల్లం, నవసాగర్ అనే రసాయన పదార్థపు ముడి సరుకును గౌరెల్లి మూసీనదిలో ధ్వంసం చేయడం జరిగింది.

# అన్ని వసతులున్నా జిల్లా ఆసుపత్రికి పంపడం దేనికి..?

- మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను ప్రశ్నించిన కలెక్టర్
- ఆపరేషన్ థియేటర్‌ను ఎందుకు వాడుకోవడం లేదు
- ప్రశ్నల వర్షం కురిపించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్, జనవరి 31 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం మద్దూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పీ. విభాగంలో ఆస్పత్రికి వచ్చే ఔట్ పేషంట్ల వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రిలో విధులు నిర్వహించే డాక్టర్లు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు ఎంతమంది ఉన్నారని, వారు ఎన్ని రోజులు, ఏ ఏ సమయాలలో విధులు నిర్వహిస్తున్నారని సమన్వయ కర్త డాక్టర్ పావనిని అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఏడుమంది వైద్యులు 8 గంటల చొప్పున మూడు సిఫ్టులుగా విధులు నిర్వహిస్తున్నట్లు పావని తెలిపారు. తర్వాత ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించి ఎందుకు ఆపరేషన్ థియేటర్ ను ఉపయోగించడం లేదని ప్రశ్నించారు.

కోట్ల నిధులతో చక్కటి రెండస్తుల భవనంలో కొనసాగుతున్న ఆసుపత్రిలో థియేటర్ ను ఎందుకు ఉపయోగించుకోవడం లేదని, వెంటనే ఆపరేషన్ థియేటర్‌ను వినియోగంలోకి తెచ్చి ఇక్కడే ఆపరేషన్లు చేయాలని ఆదేశించారు. థియేటర్ ముందు భాగంలో నిల్వ ఉంచిన మందులను వేరే గదిలోకి మార్చి థియేటర్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రిలోని మేల్, ఫిమేల్, చిన్న పిల్లల వార్డులకు వెళ్లి రోగులతో ఆప్యాయంగా మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని, డాక్టర్లు వస్తున్నారా అని రోగులతో ఆరా తీశారు. డాక్టర్లు మంచిగా చూస్తున్నారని రోగులు, వారి బంధువులు కలెక్టర్ కు తెలిపారు. రోగుల మంచాలపై బెడ్ సీట్లు వేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మంచాలపై తప్పనిసరిగా బెడ్ సీట్లు వేయాలని ఆదేశించారు. వేసిన బెడ్ షీట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. తర్వాత కలెక్టర్ ఆసుపత్రి ల్యాబ్‌కు వెళ్లి ఏఏ రక్త పరీక్షలు చేస్తారని ప్రశ్నించారు. రిజిస్టర్‌ను పరిశీలించి సీ డీ ఎస్ పరీక్ష చేయడానికి మహబూబ్ నగర్ కు ఎందుకు రిఫర్ చేస్తారని, ఇక్కడే చేయవచ్చు కదా లేదా నారాయణపేటకు పంపించ వచ్చు కదా అన్నారు. ఇంకోసారి సీ డీ ఎస్ పరీక్షకు మహబూబ్ నగర్ ఆస్పత్రికి రెఫర్ చేయవద్దని సిబ్బందిని ఆదేశించారు. అన్ని వసతి, సౌకర్యాలు కలిగిన ఆసుపత్రిలో ఏడుగురు వైద్యులు ఉండి, ఇక్కడికి వచ్చే రోగులను నారాయణ పేట, మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయడం సరికాదన్నారు. ఇంకోసారి రెఫర్ అనే మాట వినపడకూడదని ఆదేశించారు.

# నాపై హత్యాయత్నం జరుగుతుంది

- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్
- గతంలో లారీతో ఢీ కొట్టించగా ప్రాణాలతో బయటపడిన శ్రీనివాస్ నాయక్
- బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు



**షాద్‌నగర్, జనవరి 31(నిఘా న్యూస్):** గతంలో షాద్ నగర్ వై జంక్షన్ వద్ద సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పై లారీతో అటాక్ జరిగిన విషయం విధితమే. ఆ సంఘటనలో శ్రీనివాస్ నాయక్ ప్రాణాలతో బయటపడ్డారు. ఆ సంఘటన జరిగినప్పుడు శ్రీనివాస్ నాయక్ అతడి డ్రైవర్ ను మహేందర్, బాలు డబ్బులు ఆశ చూపి అతడు వెళ్తున్న కారును లారీతో ఢీ కొట్టించారని ఆరోపించారు. కానీ అదృష్టవశాత్తు శ్రీనివాస్ నాయక్ కు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఆ సంఘటన తర్వాత ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. కానీ వారి వ్యవహారంలో ఏలాంటి మార్పు జరగలేదు. ఆ సంఘటన మరువకముందే మళ్లీ అతడిపై హత్యయత్నం చేయడానికి ఒడిగట్టినట్టు బాలనగర్ పోలీస్ స్టేషన్ లో శ్రీనివాస్ నాయక్ ఫిర్యాదు చేశారు. బాలు, మహేందర్ తనపై హత్యాయత్నం చేస్తున్నారని ఆరోపణతో శ్రీనివాస్ నాయక్ బాల నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కృష్ణ అనే డ్రైవర్ నాతో పనిచేస్తున్నారు. రోజు మాదిరిగానే కృష్ణ, శ్రీనివాస్ నాయక్ కారులో ప్రయాణిస్తున్నారు. కానీ డ్రైవర్ కృష్ణ వ్యవహారంలో శ్రీనివాస్ నాయక్ కు అనుమానం వచ్చినట్లు వెల్లడించారు. ఇద్దరూ కారులో వెళ్తున్న సమయంలో ఎవరికో లైవ్ లోకేషను పంపినట్లు గుర్తించినట్లు తెలిపారు. లైవ్ లొకేషన్ ఎవరికి పంపుతున్నావని గట్టిగా అడగగా మహేందర్‌కు పంపుతున్నట్లు వెల్లడించాడు. గత డ్రైవర్ మాదిరిగానే ప్రస్తుత డ్రైవర్ కృష్ణకు కూడా పైసల ఆశ చూపి హత్యాయత్నం చేయడానికి పన్నాగం వేస్తున్నారని అన్నారు. గతంలో కుట్ర చేసినట్లే ఇప్పుడు కూడా బాలు, మహేందర్ ఇద్దరు కలిసి నా డ్రైవర్ కృష్ణను కొనుగోలు చేసి నాపై హత్యాయత్నం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై బాలనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఢిల్లీ వెళ్లి జాతీయ ఎస్టి కమిషన్ హుస్సేన్ నాయక్‌కు కలిసి వారికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా గిరిజన మోర్చా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ కు కూడా కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తనపై కుట్ర పూరితంగా జరుగుతున్న హత్యాయత్న ప్రయత్నాన్ని పోలీసులు గుర్తించి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కొరుతున్నారు.

# బల్దియాను దివాలా దీయించిన బిఆర్ఎస్

- సీఎంగా రేవంత్ రెడ్డి రాకతోనే రాష్ట్రంలో ప్రతి చోట అభివృద్ధి జరుగుతుంది
- ఉప్పల్ కాంగ్రెస్ కార్పొరేటర్ రజిత రెడ్డి



**ఉప్పల్, జనవరి 31 (నిఘా న్యూస్):** బల్దియాను దివాలా దీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి ఆరోపించారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని రూ.7000 కోట్ల అప్పులు చేసి నేడు గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కనీసం రాష్ట్రంలోని ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదని, వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వని ప్రభుత్వం అని విమర్శించారు. 2014కు పూర్వం జిహెచ్ఎంసికి ఫిక్సుడు డిపాజిట్లు ఉండేవని గుర్తు చేశారు. జిహెచ్ఎంసి గల్లపెట్టె నిండుగా ఉండేదన్నారు. అప్పుడు ఏడాదికి రూ. 400 కోట్లకు పైగా నిధులు విడుదల అయ్యేవి. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక జిహెచ్ఎంసిని సైతం అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు త్తారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక నిర్జీవంగా ఉన్న జిహెచ్ఎంసికి పునర్జీవం పోస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.1000 కోట్ల నిధులను జిహెచ్ఎంసీకిచ్చి ఆదుకున్నారని గుర్తు చేశారు. ఇదే కాకుండా రాష్ట్ర బడ్జెట్లోనూ మరో రూ.10 వేల కోట్ల నిధులను కేటాయించిందన్నారు.

**200కోట్లతో ఉప్పల్ అభివృద్ధి**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్షం ఉన్నచోట్లా రూపాయల నిధులు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఆ నియోజకవర్గాలకు నిధులు రాక, అభివృద్ధి పనులు జరుగక అనాధలుగా మిగిలిన విషయాన్ని మరిచిపోవద్దన్నారు. కానీ రేవంత్ అందుకు భిన్నంగా రాష్ట్ర అభివృద్ధిని చేస్తున్నారని చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎంపీ లేరన్నారు అయినప్పటికీ ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.200కోట్లకు పైగా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను చేయిస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పేదల కోసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ఇప్పుడు పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రాష్ట్ర అభివృద్ధి కట్టుబడి ప్రతిపక్షం ఉన్నా, అధికారపక్షం ఉన్నా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు.



## పెబ్బేరులో బండలాగుడు పోటీల పండగ

**సాంప్రదాయ పోటీలు సంస్కృతికి చిహ్నాలు**

**సీనియర్ విభాగంలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**పెబ్బేరు, జనవరి31 (నిఘా న్యూస్):** బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని ఉంటుందని సాంస్కృతి సాంప్రదాయాలకు ఈ బండలాగుడు పోటీలు చిహ్నాలుగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీల కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బండలాగుడు పోటీలతో వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతు సంఘం నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పోటీలను ప్రారంభించిన ఆయన తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని చూడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీనియర్ విభాగంలో గెలుపొందే విజేతలకు ఎమ్మెల్యే మొదటి బహుమతిగా రెండు లక్షల 20వేలు అందజేయాలని సూచిస్తూ నిర్వాహకులకు నగదును అందజేశారు.

## శ్రీకాకుళంలో లైంగిక దాడిపై హెూం మంత్రి అనిత ఆరా..



**శ్రీకాకుళం, జనవరి 31 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ శ్రీకాకుళం కళాశాల హాస్టల్ విద్యార్థి పై లైంగిక దాడి ఆరోపణల ఘటనపై హెూం మంత్రి అనిత ఎస్పీ మహేశ్వర రెడ్డితో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అపస్మారక స్థితిలో రిమ్స్ ఆస్పత్రికి తరలించిన యువతికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఆదేశించారు. నిందితుల కోసం ఇప్పటికే మూడు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలకు ఏర్పాటు చేపట్టినట్లు ఎస్పీ హెూంమంత్రికి వివరించారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

**ఒకరు మృతి, 20 మందికి గాయాలు**

**ఇద్దరి పరిస్థితి విషమం**





**బోనకల్, జనవరి 31(నిఘా న్యూస్):** కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి గోయలో పడటంతో ఒకరు మృతి చెందగా మరో 20మంది తీవ్రంగా గాయపడ్డ ఘటన ఖమ్మం జిల్లా బోనకల్లో చోటుచేసుకుంది. శుక్రవారం బోనకల్లు కు చెందిన 20మంది మహిళలు కలిసి ట్రాక్టర్‌లో కూలీకి వెళ్తున్నారు. మార్గం మధ్యలో సాగర్ కెనాల్ వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి లోయలో పడింది. చుట్టుపక్కల ఉన్నవారంతా వచ్చి వారందరికి బయటకు తీశారు. ఘటనలో స్థానికంగా ఉండే యార్లగడ్డ వరమ్మ(60) అక్కడికక్కడే మృతి చెందగా, 20మంది మహిళలు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారందరిని అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఓ పక్క రోడ్డు వెడల్పు... మరోవైపు అక్రమ నిర్మాణం



నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి

- రోడ్డు విస్తరణ సమయంలోనే నిర్మాణం
- నోటీసులు ఇచ్చాం కానీ ఇచ్చిన తేదీలు తెలవదు
- టౌన్ ప్లానింగ్ అధికారి వివరణ
- అవునా అక్రమ నిర్మాణం జరుగుతుందా అన్న కమిషనర్
- వెంటనే సిబ్బందిని పంపుతున్నాను అన్న కమిషనర్ ఫోన్ ఎత్తడమే మానేశారు

**నాగారం, జనవరి 31 (నిఘా న్యూస్):** నాగారం మునిసిపల్ ఆర్ఎల్ నగర్ రిక్వెల్ ఫోర్డ్ స్కూల్ కామన్ వద్ద నిర్మాణం చేపట్టిన రోడ్డు విస్తరణ అప్పుడే అక్రమ కట్టడాలు ఇప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారి బాలమల్లేష్ వివరణ అడుగగా నోటీసులు ఇచ్చాం తేదీలు గుర్తు లేదు అనడంలో ఆంతర్యం ఏంటి. అంటున్న స్థానికులు. వివరాల్లోకి వెళితే ఆర్ ఎల్ నగర్ రిక్వెల్ ఫోర్డ్ స్కూల్ కమాన్ వద్ద చేస్తున్న అక్రమ నిర్మాణానికి అధికారులు సహకారం ఉన్నది అనడంలో అతిశయోక్తి లేదు. టౌన్ ప్లానింగ్ అధికారి బాలమల్లేష్ వివరణ కోరగా అక్రమ నిర్మాణంకు నోటీసులు ఇచ్చాం, వాటి తేదీలు తెలుపక పోవడంలో ఆంతర్యం ఏంటి అన్న అనుమానం వస్తుంది. ఈ అక్రమ నిర్మాణంకు నోటీసులు ఇచ్చారా లేదా మాటలు చెబుతున్నారా అన్న అనుమానం వస్తుందని స్థానిక ప్రజల అనుమానం. ఇలాంటి అక్రమ నిర్మాణంకు అధికారులకు ఎంత పెద్ద మొత్తంలో ముట్టయో ఈ నిర్మాణం చూస్తేనే అర్థం అవుతుంది. ఈ అక్రమ నిర్మాణం జరిగితే రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్య వచ్చే అవకాశం ఉందని, ఫుట్ పాత్ లేకుండా పోయే అవకాశం వునందున ట్రాఫిక్ అధికారులు, రోడ్డు విస్తరణ అధికారులు మౌనం వహించడం పట్ల స్థానికులు అనుమానాలు వ్యక్తపరిచారు. ఈ నిర్మాణం పూర్తి అయినట్లయితే వాహనదారులకు ప్రతి రోజు ఇబ్బంది తప్పదు, రోడ్డు విస్తరణ అధికారులకు ఇబ్బంది తప్పదని స్థానికులు ఇచ్చిన సమాచారం. కమీషనర్ భాస్కర్ రెడ్డి వివరణ కోరగా అక్కడ నిర్మాణం కొనసాగుతుంద అని మా అధికారులను పంపుతున్నామని తెలిపిన అక్కడి సమాచారం కోసం ఫోన్ చేయగా ఎత్తకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com